నవతెలంగాణ
1



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం 6 ఏప్రిల్ 2023

మల్లన్నసాగర్ అదనపు టీఎంసీ పనులను అడ్డుకున్న గ్రామస్తులు



నవతెలంగాణ-తొగుట

మల్లన్న సాగర అదనపు టీఎంసీ నిర్మాణ పనుల వల్ల చెలరేగుతున్న దుమ్ము, దూళి మరుగుదొడ్లలోకి నీరు వస్తుందని తుక్కాపూర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం అదనపు టీఎంసీ పనులు పరిశీలన కోసం వచ్చిన ఈఎన్సీ హరే రామును అడ్డుకొన్ని సమస్యలను ఆయనకు తెలియ జేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అదనపు టీఎంసీ కాల్వ కోసం భూములు సేకరించిన సమయంలో అధికారులు నూతన గ్రామంతో పాటు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అంద జేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. నేడు భూసేక రణ పూర్తయిన తరువాత తమను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలెక్టర్‌కు సమస్యలను లిఖిత పూర్వకం గా అందజేయలని సూచించారు. సమస్యను పరిస్తామని హామీ ఇచ్చారు.

ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి



నవ తెలంగాణ - సిద్దిపేట

ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియను సజావుగా జరగ డానికి ప్రభుత్వం చొరవ చూపాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. టీఎస్ యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు షేక్ వలీ అహ్మద్ అధ్యక్షతన పట్టణంలోని సంజీవిని పారామెడికల్ కాలేజ్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మా ట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియ సజావుగా కొనసాగించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. ప్రభావతి, జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి,జిల్లా కార్యదర్శులు జి. వెంకట కిరణ్, కొడివల్లి ప్రశాంత్ కుమార్, కె. కనకరాజు, డి. గిరిబాబు, ఎల్. యాదయ్య, ఎం. రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు జి. ప్రవీణ్ కుమార్, కె. రాజి రెడ్డి, ఆర్. రాజమల్లు, బి. శ్రీను, ఈ. తిరుపతి, జి. గణేష్ రెడ్డి, సక్రియా, నిరంజన్, రవి, కృష్ణ, శివుడు, రాజనర్సింహ, రాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

'నేర్చుకోవడం' ఓ నిరంతర ప్రక్రియ


టీసీఎస్ శాస్త్రవేత్త నారాయణ



నవతెలంగాణ-పటాన్‌చెరు

నేర్చుకోవడమనేది నిరంతర ప్రక్రియ అని, ముఖ్యంగా సాంకేతికత చాలా వేగంగా అభివద్ధి చెందుతున్న ఈ తరుణంలో జీవితాంతం నేర్చుకుంటూనే ఉండాలని, టీసీఎస్ పూర్వ ఉపాధ్యక్షుడు, ముఖ్య శాస్త్రవేత్త నారాయణ జీపీఎల్ (మండలీక) అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో, ఐ ట్రిపుల్ ఈ విద్యార్థి విభాగం సౌజన్యంతో 'టెస్‌ఈక్వినాక్స్' పేరిట నిర్వహిస్తున్న రెండు రోజుల ఐవోటీ హ్యాకథాన్ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. అందులో ముఖ్య అతిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, సజనాత్మకతకు ఈ ప్రపంచంలో ప్రత్యామ్నాయం లేదన్నారు.జీవితాంతం నేర్చుకోవడం, సజనాత్మకంగా యోచన, క్లిష్టమైన ఆలోచన, సానుభూతితో సందర్భాను సారం వ్యవహరించడం, వ్యవస్థాపకత వంటి లక్షణాలను ప్రతీ విద్యార్థి అలవరచుకో వాలని సూచించారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసి యేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. సీతారామయ్య, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి మాట్లాడు తూ 15 కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నట్టు చెప్పారు. ట్రిపుల్ ఈ విద్యార్థి విభాగం కౌన్సెలర్ డాక్టర్ ప్రశాంత ఆర్.ముది మెల తన స్వాగతోప న్యాసంలో, పలు అంశాలకు సంబంధించిన 23 ఎంట్రీలు వచ్చినట్టు చెప్పారు.


సంక్షేమ పాలన చూసి ఓర్వలేకే బండి అడ్డదారులు



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమ పాలనను చూసి ఓర్వలేక బీజేపీ ప్రభుత్వం, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అడ్డదారుల్లో రా ష్ట్రంలో అలజడులను సష్టిం చేందుకు చూస్తున్నారని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆరోపించారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు పేపర్ లీకేజీల్లో సూత్రధారులు, పాత్రధారులు బండి సంజయ్ అనుచరులు కావడమే ఇందుకు నిదర్శనమ న్నారు. వరంగల్ తాండూరులో ప్రశ్నపత్రాల లీకేజీకి కారణమైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతుంటే.. అలా చేయొద్దని ఆందోళన చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తీర్ణులై ఉద్యోగాలు సంపాదిస్తే బీజేపీకి జెండా పట్టేవారు ఎవరూ ఉండరని బండి సంజయ్ గతంలోనే బహిరంగ ప్రకటన చేశారని గుర్తు చేశారు.ప్రధాని పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేసిన బీజేపీ ప్రభుత్వం తక్షణమే బండి సంజయ్ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప యాదవ్ ,మోహన్ రెడ్డి, మహంకాళి శుభాష్, వైద్యనాథ్, బాబీ, సంజీవరెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎల్గోయి గ్రామానికి మంత్రి రాక



నవతెలంగాణ -ఝరాసంగం

మండలంలోని ఎల్గోయి గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఎట్టకేలకు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీ శ్‌రావు చేతుల మీదుగా (నేడు) గురువారం ప్రారభించనున్నారు. గత నెల 18వ తేదీన ప్రారంభించాల్సి ఉండగా పనులు పూర్తి కాకపోవడంతో ప్రారంభోత్సవం వాయిదా పడింది. 2018లో సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. అప్పటినుండి పనులు కొనసాగక నిర్మాణ దశలోనే నిలిచి పోయింది. ఈ నేపథ్యంలో గత వారం రోజుల నుండి విద్యుత్ సబ్‌స్టేషన్ లో భారీ ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్తు పోల్స్‌కు తీగలు బిగించడం వంటి పనులు ముమ్మరంగా జరిపించారు. బుధవారం జహీరాబాద్ ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. సబ్ స్టేషన్ ప్రారంభమైతే రైతులకు కొంతమేరకు కష్టాలు తీరినట్లే అవుతుంది. మంత్రి పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట సి డి సి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్,గ్రామ సర్పంచ్ ఓం ప్రకాష్ పాటిల్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అజీజ్, నాయకులు ఎజాస్ బాబా, ఇశ్రాయెల్ బాబీ,పంచాయతీ కార్యదర్శి దస్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

సంపదను పేదలకు పంచుతున్న కేసీఆర్ కార్పొరేట్లకు దోచిపెడుతున్న బీజేపీ





- అర్హులైన వారికోసం మరో 200 ఇళ్లు నిర్మిస్తాం
- డబుల్ బెడ్‌రూవమ్ ఇళ్లను పంపిణీ చేసిన మంత్రి హరీశ్‌రావు





నవతెలంగాణ-రామాయంపేట

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సంపదను పెంచుతూ పేదలకు పంచిపెడుతుంటే... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలను దోచి అదానీ, అంబానీలకు, బడా కార్పొరేటర్లకు అందజేస్తోందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. మెదక్ జిల్లా రామాయంపేటలో రూ.20 కోట్లతో నిర్మించిన 304 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశంతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ రూపాయి లంచం లేకుండా, కష్టం లేకుండా రూ.15 లక్షల విలువ చేసే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి అందజేశామన్నారు. ఇందుకు కషి చేసిన మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రాంగణంలో రేషన్ షాప్, అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఇల్లు రానివారు బాధపడవద్దని, త్వరలో మరో 200 ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం రూ.60 వేలు ఇస్తే.. రూ.40 వేలు అప్పుకింద కట్టాల్సి ఉండేదన్నారు. సొంత స్థలం ఉన్న వారికి నెల రోజుల్లో ఇంటి నిర్మాణాలకు రూ.3 లక్షలు మంజూరు చేస్తామన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు వెళ్తున్నారన్నారు. దళిత వర్గాల కోసం దళిత బంధు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ సంక్షేమ పథకం ప్రవేశ పెట్టిన మహిళల పేరుమీద ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. రామయంపేట అభివద్ధి కోసం వీలైనంత త్వరగా మరిన్ని నిధులు మంజూరు చేసి అభివద్ధి చేస్తామని మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్లేశం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, మునిసిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్, వైస్ చైర్మన్ విజయలక్ష్మి, పంచాయత్ రాజ్ ఈ ఈ సత్యనారాయణ రెడ్డి, ట్రాస్కో ఎస్ ఈ జానకి రామ్, మిషన్ భగీరథ ఈఈ కమలాకర్, ఆర్.డి.ఓ. సాయి రామ్, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కలెక్టరేట్ పనులు వేగవంతం చేయాలి

నవతెలంగాణ మెదక్ రూరల్

నూతన కలెక్టరేట్, జిల్లా పోలీసు కార్యాలయ భవనాలు మే 20 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామంత్రి తన్నీరు హరీశ్‌రావు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, మెదక్ శాసనసభ్యురాలు, పద్మాదేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు చంద్ర గౌడ్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నూతన కలెక్టరేట్‌లో జరుగుచున్న పనులను బుధవారం పరిశీలించారు. అనంతరం ఇంజనీరింగ్ అధికారులు, ఏజెన్సీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కలెక్టరేట్ భవన నిర్మాణ పనులు ఇప్పటికే చాలా ఆలస్యమయ్యిందన్నారు. 33 ఎకరాల విస్తీర్ణంలో సువిశాలంగా నిర్మిస్తున్న కలెక్టరేట్ ఆవరణ మంతా ల్యాండ్ స్కెపింగ్ చేసి పచ్చటి వాతావరణం కనిపించేలా... చక్కటి బయళ్లు ఏర్పాటుతో పాటు మొక్కలు నాటాలని, మీడియన్ లో చక్కటి మొక్కలు పెంచాలని సూచించారు. అదేవిధంగా సివిల్ పనులు మొత్తం పూర్తైన జిల్లా పోలిసు కార్యాలయంలో ఫాల్ సీలింగ్, పెయింటింగ్, ఎలక్ట్రికల్ పనులు, సి.సి. రోడ్లు, ప్రహరి గోడ నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. ఎస్పీ క్వార్టర్స్ చుట్టూ ప్రహరి గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. అనంతరం రహదారులు, భవనాల శాఖ ద్వారా మెదక్, నర్సాపూర్. అందోల్, నారాయణఖేడ్, దుబ్బాక, గజ్వెల్ నియోజక వర్గాలలో చేపట్టిన బి.టి. రోడ్ల పునరుద్ధరణ పనుల ప్రగతిని సమీక్షించారు. 2021-22 సంవత్సరంలో రూ.16.20 కోట్లతో 46 కిలో మీటర్ల అభివృద్ధి, 2022-23లో రూ.49 కోట్లతో 86 కిలో మీటర్ల అభివృద్ధి పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని మంత్రి ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ క్రింద గిరిజన తండాలలో బి.టి. రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మెదక్ నియోజక వర్గంలో రూ.43.77 కోట్లతో 42 .55 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి, నరసాపూర్ నియోజక వర్గంలో రూ.64.17 కోట్లతో 81.21 కిలో మీటర్ల రహదారి నిర్మాణం, నారాయణఖేడ్ నియోజకవర్గంలో రూ.2 కోట్లతో 3 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి వెంటనే టెండర్లు ఆహ్వానించాలని మంత్రి ఆదేశించారు. సమావేశంలో ఆర్ అండ్ బి సూపెరింటెండెయింగ్ ఇంజనీర్, కార్యనిర్వాహక ఇంజనీరు, ఏజెన్సీ ప్రతినిధి రమేష్ చాబ్రా, పొలిసు శాఖ నుండి ప్రసాద్ పాల్గొన్నారు.

24 గంటల కరెంటు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ

నవతెలంగాణ హవెలిఘనపూర్

భారత దేశంలో భారత దేశంలోని 29 రాష్ట్రాల్లో అమలు చేయని 24 గంటల ఉచిత కరెంటును తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారని రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. హవేలిఘనపూర్ మండలంలోని బుధవారం శ్రీసాయి శ్రీనివాస గార్డెన్ లో హవేలీ ఘనపూర్ మండల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యకర్తలతో నిర్వహించారు. జిల్లా ఇంచార్జ్ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో కష్టపడిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. తెలంగాణలో అభివృద్ధి చూసి ఓర్వలేక బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు నియోజకవర్గంలో అందుబాటులో ఉంటూ మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, ఎంపీపీ నారాయణరెడ్డి, జెడ్పిటిసి సుజాత శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి రైస్ మిల్లర్ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి, మెదక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిలు, పార్టీ మండల నాయకులు మేకల సాయిలు, సతీష్ రావు, రామచంద్ర రెడ్డి, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

దేశం కోసం జీవితాలను అంకితం చేసిన మహనీయులు















నవ తెలంగాణ - సిద్దిపేట

మహనీయులు దేశం కోసం జీవితాలను అంకితం చేశారని జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ నిరుపేద కుటుంబంలో జన్మించి అనేక కష్టాలను ఎదుర్కొని దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. జీవితాంతం దళిత బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష సేవలు అందించారని తెలిపారు. బాబూజగ్జీవన్‌రావమ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని డా.బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పట్టణంలోని బీజేఆర్ చౌరస్తాలో జిల్లా అధికార యంత్రాంగం ఘనంగా నిర్వహించారు. సీపీ శ్వేతతో కలిసి బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ మాట్లాడుతూ ప్రతినెలా 30న సివిల్ రైట్స్ డే నిర్వహించేలా చర్యలు చేపడతామన్నారు. జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మెన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, కౌన్సిలర్ నాయిని చంద్రం, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కవిత, డిపిఆర్‌ఓ రవికుమార్, దళిత సంఘాలు, ప్రజాసంఘాల నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, దొమ్మాట రవీందర్, భీమాసేన్, రమేష్, భద్రయ్య, వెంకటేశం, కనకయ్య ఇస్తారి, రామస్వామి, బాబు, చంద్రభాను, ప్రసాద్, శ్రీనివాస్, పరశురాములు, శంకర్, లక్ష్మణ్ శివయ్య, అంజయ్య, శ్రీహరి యాదవ్, సంస్కృతిక సారధి కళాకారులు, ఎస్సీ అభివృద్ధిశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సంగారెడ్డి: మహనీయుల చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, వారి స్ఫూర్తితో యువత ముందుకు వెళ్లాలని జెడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి అన్నారు. బుధవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని సంగారెడ్డిలోని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి జెడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్, వివిధ సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ పక్కన కల్వకుంట రోడ్డులో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ గొప్ప ప్రజ్ఞాశాలి, ఆశాజ్యోతి, అణగారిన వర్గాల గొంతుక అని అన్నారు. ఆయన చెప్పిన సూక్తులు మననం చేసుకుంటూ, ఆయన బాటలో ముందుకు వెళ్లాలన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అందోల్ శాసనసభ్యులు క్రాంతి కిరణ్ మాట్లాడారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, టీఎస్ఎస్ కళాకారుల కళాజాత కార్యక్రమాలు అలరించాయి. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఇంచార్జి అధికారి జగదీష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ మెదక్ రూరల్: బాబు జగ్జీవన్ రామ్ ఆశలు, ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో మార్పు కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అదనపు కలెక్టర్ రమేష్ కోరారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియం లో జిల్లా ఎస్సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ మహనీయుల చరిత్ర తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సమాజంలో అసమానతలు తొలగించేందుకు విద్య, వైద్యం తో పాటు అన్ని రంగాలలో సమాన అవకాశాలు అందరికీ అందించాలన్న ఉద్దేశంతో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను పణంగా పెట్టి అహర్నిశలు కృషిచేశారన్నారు. అట్టి త్యాగధనులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరం ముందుకు వెళ్లవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇంట గెలిచి రచ్చ గెలవాలి అనే సామెతను గుర్తు చేస్తూ సమాజం మార్పు కోసం మన ఇంటి నుండే మొదలు పెట్టి మన నుండే సాధ్యం కావాలని ఆ దిశగా ప్రతి ఒక్కరికి ముందుకు రావాలని రమేష్ పిలుపునిచ్చారు. చదువు వల్ల సమాజంలో మంచి గౌరవం దక్కుతుందని ఆ దిశగా ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని సూచంచారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి వైపు నడుస్తూనే తమ హక్కుల కోసం పోరాడుతూ సాధించుకోవాలని సూచించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న ఎన్నో సంక్షేమ, అభివృద్ధి ఫలాలనుఅందిపుచ్చుకొని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇందిర, మత్స్య శాఖ సహాయ సంచాలకులు రజిని,టి.యెన్.జి.ఓ. అధ్యక్షులు నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కల్లూరి సంజీవ్, ఉపాధ్యక్షులు పురె ప్రభాకర్, బాలరాజ్, కన్వీనర్ హరిప్రసాద్, సభ్యులు దుర్గా ప్రసాద్, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ మెదక్ టౌన్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎం.గంగాధర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలిత డాక్టర్. బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు గంగాధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి లు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మరువలేనిదన్నారు, స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉపప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. పావయ్య, నగేష్, గట్టేష్, రుక్మచారి, శ్రీనివాస్, కిరణ్, రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ: మండల కేంద్రంతో పాటు మండలంలోని నకిరెకొమ్ముల, శనిగరం తదితర గ్రామాలలో ఘనంగా మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు నిర్వహించారు. జగ్జీవన్‌రావమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అలాగే బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేల్పుల శంకర్, బీసీ సెల్ జిల్లా నాయకుడు పిడిశెట్టి రాజుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను వేరువేరు కార్యక్రమాలుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి మాట్లాడుతూ ఆయన భారత పార్లమెంట్‌లో నలభై ఏళ్ళపాటు వివిధ శాఖలలో మంత్రి పదవులు నిర్వహించడంతో పాటు ఉపప్రధానిగా చేశారన్నారు. మహనీయుల ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మణ్, నాయకులు లింగారెడ్డి, తిరుపతిగౌడ్, తోట రాజ్‌కుమార్, గుగ్గిళ్ళ కార్తిక్, బబ్బురు శ్రీనివాస్, అన్నబోయిన బిక్షపతి, వట్టిపల్లి రవీందర్‌రెడ్డి, పెసరు సుధాకర్, తిప్పారపు అనిల్, ఉల్లెంగుల లింగాచారి, అన్నాడి రాజిరెడ్డి, వేముల వీరేశం, ఆవుల చిన్నమహేందర్, జేరిపోతుల మల్లేశం, వేల్పుల లక్ష్మీనారాయణ, జైపాల్‌రెడ్డి, చిట్యాల రవీందర్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ తలారి నర్సయ్య, వైస్‌చైర్మన్ వేల్పుల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ మంద రాజయ్య, వార్డు సభ్యుడు వేల్పుల వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు బందెల బాలకిషన్, చింతకింది శంకరయ్య, బీఎస్పీ మండల అధ్యక్షుడు వేల్పుల మహేష్‌బాబు, గ్రామస్తులు బందెల రాజమౌళి, కొంకటి ధర్మయ్య, చంద్రయ్య, వేల్పుల శ్రీనివాస్, పొన్నాల స్వామి, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి: మహనీయుల ఆశయాలకు వారి విగ్రహాలు నేడు ప్రతీకలుగా నిలుస్తున్నాయని,ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపే ఆస్పత్రి అవరణం ముందు మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని..సమానత్వానికి ప్రతీకగా నిలిచేల సబ్బండ కులాల నాయకులు మహనీయుల జయంతోత్సవాల కమిటీలో బాగాస్వాములవ్వడం చారిత్రాత్మకమని ఎస్ఐ ప్రవీణ్ రాజ్ ఆనందం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణం అవరణం వద్ద జయంతోత్సవ కమిటీ చైర్మన్ శానగొండ శరత్ అధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల సభ ఏర్పాటు చేయగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాలర్పించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అవరణం ముందు చేపట్టనున్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు.మండలంలోని అయా గ్రామాల్లోని గ్రామ పంచాయితీ కార్యవయాల్లో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎంపీపీ నిర్మల,జెడ్పీటీసీ కనగండ్ల కవిత,ఎఎంసీ చైర్మన్ రాజయ్య,సర్పంచ్ ద్యావనపల్లి మంజుల,ఎంపీటీసీ గుభిరే శారధ,ఎఎంసీ డైరెక్టర్ దీటీ రాజుబీఆర్ఎస్ మహిళ మండలాద్యక్షురాలు బామండ్ల తిరుమల,ప్రజా సంఘాల నాయకులు బోనగిరి శ్రీనివాస్, దీటీ బాలనర్స్, వడ్లూరీ పర్శరాం, పెద్దల్ల శ్రీనివాస్ యాదవ్, చింతకింది పర్శరాం, జనాగం శంకర్, చెప్యాల శ్రీనివాస్, మాతంగి జితేందర్, నాయకులు బిగుల్ల మోహన్, శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ రాయపోల్: అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎన్నో పోరాటాలు చేసిన యోధుడు బడుగు బలహీన వర్గాల గొంతుకగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ నిలిచారని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పుర్ర నర్సింలు అన్నారు. రాయపోల్ మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటాలు ఇప్పటి తరానికి కూడా ఆదర్శప్రాయంగా నిలుస్తాయనడం అతిశయోక్తి కాదు. ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత దళిత దీన జనుల కోసం జీవితాంతం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్ రామ్. అందరితోనూ ఆప్యాయంగా బాబూజీ అని పిలిపించుకున్న ఆయన నడిచిన బాట అనుసరించిన ఆదర్శాలు చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొనే వారు. సామాజిక సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు కృషి చేశారు అంచలంచలుగా ఎదిగి భారత ఉప ప్రధానిగా ఈ దేశానికి ఎనలేని సేవలందించారు ఆయన చూపిన మార్గంలో నడిస్తేనే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు రాజు, ప్రకాష్, రమేష్, షాదుల్లా, కరుణాకర్, నరసయ్య, రాములు, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -దౌల్తాబాద్: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ గంగాధర్ సంధ్య, మండల పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా వారు వేరు వేరుగా మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నా దేవుడని ఆయన రాసిన రాజ్యాంగం ప్రకారమే నేను భారతదేశ పరిపాలనలో బాబు జగ్జీవన్ రావ్ భారత ఉపరాష్ట్రపతిగా ,కార్మిక శాఖ మంత్రిగా పదవులను పొందాలని బాబు జగ్జీవన్ రావ్ అన్న మాటలను వారు గుర్తు చేశారు. బడుగు ,బలహీన వర్గాలకు ఎనలేని సేవలు చేశారని అన్నారు. నేటి భావితరాలకు ఆదర్శప్రాయుడని స్వతంత్రం సిద్ధించినప్పటి నుండి 50 సంవత్సరాలు ప్రజాపాలనలో ఉండడం గొప్ప విషయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ,జిల్లా కోఆప్షన్ సభ్యులు రహీముద్దీన్ ,మండల కో ఆప్షన్ సభ్యులు అహ్మద్ ,ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు బండారు దేవేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగరాజు, గంగాధర్ రవి ,జంగపల్లి సాయిలు ,కిషన్ ,ఎంపీడీవో రాజేష్ కుమార్ ,సీనియర్ అసిస్టెంట్ దాసు, బాలరాజు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి

నవ తెలంగాణ - సిద్దిపేట

అన్ని వసతులు ఉన్న సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి డిమాండ్ చేశారు.ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ బుధవారం రెండో రోజు సమావేశాలలో ఆయన మాట్లాడుతూ అన్ని సౌకర్యాలున్న సిద్దిపేట జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలన్నారు. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. యూనివర్సిటీ డిమాండ్ స్థానికంగా బలంగా ఉన్న ప్రజాప్రతినిధులు పట్టింపు లేకుండా ఉన్నారని, వెంటనే యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే ఉన్నత విద్య చదువుకోవడం సులభంగా ఉంటుందన్నారు. అనంతరం ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ సిద్దిపేటలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే స్థానికంగా ఉన్న నిరుపేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాలంటే కొంత ఆర్థికంగా ఇబ్బంది ఉంటుందని, ఇక్కడే ఉంటే వారికి ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వం , స్థానిక మంత్రి ఆదిశగా ఆలోచించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి , సిద్దిపేట జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రెడ్డమైన అరవింద్ ,దాసరి ప్రశాంత్ ,రాష్ట్ర నాయకులు శంకర్, రాజు ,మిశ్రిన్ సుల్తాన, కిరణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 2
సంగారెడ్డి
గురువారం 06 ఏప్రిల్ 2023

రాములు యాదవ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్

సదాశివపేట ప్రాంతంలో గల ఎంఆర్ఎఫ్ పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో ఇటీవలే గెలుపొందిన రాముల యాదవ్‌ను ఎమ్మెల్యే మాణిక్‌రావు బుధవారం ఘనంగా సన్మానిం చారు. కార్మిక సంఘం ఎన్నికల్లో బీకేఆర్ఎస్ తరపున బరిలో నిలిచిన హగ్గెల్లి రాములు విజయం సాధించి అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భ ంగా.. ఆయన్ను క్యాంపు కార్యాలయంలో శాలువాతో ఎమ్మెల్యే సన్మాని ంచి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు ఫరూక్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మొహిఉద్దీన్, పార్టీ కోహీర్ మండలాధ్యక్షులు నర్సింలు యాదవ్, ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మెంబర్ బంటురామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు మిథున్ రాజ్, ఇజ్రాయేల్ బాబీ, సత్యం ముదిరాజ్, బండి మోహన్ తదితరులు పాల్గొన్నారు.



జహీరాబాద్ నియోజకవర్గంలో నేడు మంత్రి పర్యటన

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో నేడు(గురువారం) జరగనున్న మంత్రి హరీశ్‌రావు పర్యటనలో ఏ విధమైన లోటుపాట్లు జరగకుండా అన్ని విధాల కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు అధికారులకు సూచించారు. నేడు మంత్రి ప్రారంభించనున్న అభివృద్ధి కార్యక్రమాలను బుధవారం పరిశీలించారు. మొగుడంపల్లి మండలంలో ఏర్పాటు చేయనున్న కార్యకర్తల సమావేశంలో ఎలాంటి ఘటనలు జరగకుండా ముఖ్య కార్యకర్తలతో సమావేశమై చర్చించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, సర్పంచ్ ఓం ప్రకాష్, బీఆర్ఎస్ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మొహిఉద్దీన్, పట్టణ మైనారిటీ అధ్యక్షుడు ఏజాస్ బాబా, నాయకులు మిథున్ రాజ్, ఇజ్రాయేల్ బాబీ, హఫీజ్, అజీమ్, సత్యం ముదిరాజ్, ఆయ శాఖల అధికారులు నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



అభివృద్ధిలో అగ్రగామిగా అమీన్‌పూర్ మున్సిపాల్టీ

నవతెలంగాణ-అమీన్‌పూర్



ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అమీన్‌పూర్ మున్సిపాల్టీని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహి పాల్‌రెడ్డి తెలిపారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డు పిజేఆర్ కాలనీలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన బి.టి రోడ్లు, ది క్రీక్స్ ప్లానెట్ స్కూల్ సీనియర్ సీడ్స్ సంస్థ సౌజన్యంతో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన పార్కు, మైదానాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మా ట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుల సహాయ సహకారాలతో నియోజకవర్గ పరిధిలోని మూడు మున్సిపాల్టీలకు పెద్ద ఎత్తున నిధ ులు కేటాయిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు వివిధ సంస్థలు తమ సామాజిక బాధ్యత కార్యక్రమం ద్వారా అందించే నిధులను అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. కాలనీలోని పార్కు అభివృద్ధికి ది క్రీక్స్ పాఠశాల యజమాన్యం ముందుకు రావడం అభినందనీయమన్నారు. మున్సిపాలిటీలో ప్రతిరోజు రక్షిత మంచినీరు అందించేందుకు నిర్మిస్తున్న మూడు రిజర్వాయర్ల పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. ఎప్పటికప్పుడు స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యే జీఎంఆర్‌ను ఘనంగా సన్మానించారు. మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, స్థానిక కౌన్సిలర్ మహదేవ రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు బాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పాఠశాల ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌పై సిట్ విచారణ జరిపించాలి



నవతెలంగాణ-జోగిపేట

బండి సంజయ్ కనుసన్నల్లోనే టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ జరిగిందని, ఆయన పైన సిట్ విచారణ జరిపించాలని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పేపర్ల లీకేజీకి బీజేపీకి ఆజ్యం పోస్తున్నదని ఆరోపించారు. దీంతో నిరుద్యోగ యువకుల జీవితాలతో బీజేపీ ఆటలాడుతుం దన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి నీచ రాజకీయాలకు పాల్పడుతున్న దన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పడానికి కుట్రలు చేస్తున్న దన్నారు. గత కొంతకాలంగా ఎలాగైనా రాష్ట్రంలో అధికారంలోకి రావాలని దురుద్దేశంతో రాజకీయంగా ఎదుర్కొనలేక ప్రభుత్వం పైన, సీఎం కేసీఆర్ పైన తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను అశాంతికి గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు బీజేపీ పోనుకుంద న్నారు. బీజేపీ చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మతాల, కులాల మధ్యన చిచ్చు పెడుతుంద న్నారు. లక్షలాదిమంది నిరుద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తూ టీఎస్పీఎస్సీ, టెన్త్ పేపర్ల లీకేజీకి తెరలేపిందన్నారు. తెలంగాణ వ్యతిరేకులను, తెలంగాణలో జరు గుతున్న అభివృద్ధిని అడ్డుకుంటున్న వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహ రించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మాజీ డిసిసిబి ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, అందోల్ ఎంపీపీ జోగు బాలయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు లింగాగౌడ్, బీఆర్ఎస్ పుల్కల్ మండల అధ్యక్షులు విజయ కుమార్, బీఆర్ఎస్ నాయకులు మహేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ ప్రధాన కుట్రదారు, సూత్రధారు బండి సంజయే..



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

పేపర్ లీకేజీ ప్రధాన కుట్రదారు, సూత్రధారు బండి సంజయే అని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో మొన్న టీఎస్‌పీఎస్సి ప్రశ్నాపత్రాల లీకేజీ గానీ, ఇప్పుడు పదో తరగతి పరీక్షా ప్రశ్నపత్రాల లీకేజీలు గానీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కనుసైగలోనే జరగాయన్నారు. టీఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజీలో ప్రధాన నిందితుడు రాజశేఖర్ రెడ్డి ఓ బీజేపీ కార్యకర్త అని.. అతడు బీజేపీ సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటూ ఆ పార్టీకి అనుకూల పనులన్నీ చేస్తుండేవారన్నారు. పదో తరగతి తెలుగు పేపర్ లీక్ చేసిన ఉపాధ్యాయుడికి క్రిమినల్ రికార్డు ఉన్నద న్నారు. హిందీ ప్రశ్నా పత్రం లీక్ చేసి.. బండి సంజయ్ ప్రధాన అనుచరుడు మాజీ జర్నలిస్టు ప్రశాంత్‌కు పేపర్ లీక్ చేయగానే కొద్దిసేపట్లోనే రాష్ట్రవ్యాప్తంగా వాట్సాప్ గ్రూపులో, టీవీల్లో వచ్చే విధంగా పథకం ప్రకారం కుట్రపన్నారన్నారు. ఇలా ప్రశ్నాపత్రాలను తన అనుచరులు, అనువైన వ్యక్తులతో లీకయ్యేలా ఓ పథకం రచించింది బండి సంజయే అన్నారు. తమ రాజకీయ లబ్ధి కొరకు మరి ఇంత అన్యాయంగా విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాలు చేసే కుట్రలకు బలి కావొద్దని తల్లిదండ్రులకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-గుమ్మడిదల



మండలంలోని నల్లవల్లి గ్రామానికి చెందిన చాకలి దాకమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయాన్ని బీఆర్ఎస్ గ్రామ నాయ కులు ఎమ్మెల్యే గూడెం మహిపా ల్‌రెడ్డికి తెలిపారు. దీంతో వెంటనే ఎమ్మెల్యే స్పందించి.. మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే తన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.10 వేల సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దానోల్ల మహే ష్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఫాయాజ్ షరీఫ్, అశోక్ గౌడ్, వార్డు సభ్యులు రామ గౌడ్, బాలయ్య, చంద్రయ్య, ఆశయ, యాదయ్య, నరేష్, తేజ,శివ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం




నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం జిల్లా పరిషత్ హై స్కూల్ పదో తరగతి విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లడం కోసం జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ ఉచితంగా రవాణా సదుపాయాన్ని కల్పించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. ప్రతిరోజు జిన్నారం అంబేద్కర్ విగ్రహం దగ్గర రెండు ఆటోలు అందుబాటులో ఉంటాయన్నారు ఈ ఆటోలు ఉదయం పరీక్ష కేంద్రాల వద్దకు తీసుకెళ్లి మధ్యాహ్నం మళ్లీ తీసుకువస్తాయన్నారు. విద్యార్థులు పరీక్షలు బాగా రాసి ఉత్తమ శ్రేణులు ఉత్తీర్ణులై ఉన్నత చదువులకు వెళ్లాలని ఆకాంక్షించారు.


మోటార్ వైర్ల దొంగల ముఠా అరెస్ట్

నవతెలంగాణ-జహీరాబాద్



జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో బోరు మోటర్ల వైర్లను దొంగలించి వాటిని అటవీ ప్రాంతంలో కాల్చి కాపర్ వైర్లను ఎత్తుకెళ్లే దొంగల ముఠాను పోలీసులు పట్టుకున్నారు. చిరాక్‌పల్లి ఎస్సై కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. వజియొద్దీన్, యూసుఫ్, ఆసిఫ్ డ్రైవర్ ముగ్గురు కలిసి బోర్ మోటార్ల వైర్లను దొంగలించి.. దాని నుంచి కాపర్ వైర్లను వేరు చేసి విక్రయించేవారు. అయితే టీఎస్09 యుడి3661 అనే నెంబర్ గల అశోక్ లేలాండ్ వాహనంలో బోర్ మోటర్ల వైర్లను తీసుకువచ్చి.. వాటిని గుడుపల్లి అటవీ ప్రాంతంలో వేడి చేసి కాపర్ వైర్లను వేరు చేస్తుండగా పోలీసులు బుధవారం పట్టుకున్నారు. కాగా అటవీ ప్రాంతంలో వాతావరణ కాలుష్యం చేస్తున్నారని వారిపై ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సంజీవ్ కుమార్ ఫిర్యాదు చేయడంతో.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్ రామ్



దార్శనికుడు, సమసమాజ స్థాపనకు కృషి చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిం చారు. ఆయన విగ్రహానికి, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని.. జగ్జీవన్ రామ్ గొప్పతనాన్ని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని బస్టాండ్ వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ దళిత నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. దళితుల కోసం కొట్లాడిన మహనీయుడని, అణగారిన వర్గాలను అభ్యున్నతి నిరంతరం పోరాడడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మున్సిపల్ కౌన్సిలర్ చౌదరి ప్రకాష్, కంది ఇంద్ర మోహన్‌గౌడ్, శివలక్ష్మి సత్యంగౌడ్, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు అంజయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిల్లా మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : సంగారెడ్డి పట్టణంలో జరిగన డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవంలో జిల్లా పాలనాధికారి శరత్ బాబు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, బీసీ కుల సంఘాల జాతీయ అధ్యక్షుడు బీర యాదవ్, బీఆర్ఎస్ నాయకులు ప్రేమానందం పాల్గొన్నారు. అనం తరం పట్నం మాణిక్యం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలవేసి నివాళ్లర్పించారు. పట్నం మాణిక్యం మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు ఎన్నో ఉన్నట్లు రాబోవు తరానికి తెలియజేయాలన్నారు.

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్)సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ మాట్లాడుతూ.. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ప్రభుత్వ రంగాన్ని కాపాడుకుందాం అని అన్నారు. మోడీ ప్రభుత్వ హయాంలో రక్షణ రంగం రైల్వే రంగం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి అప్పనంగా అప్పగిస్తున్నారన్నారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కెవిపిఎస్ భవిష్యత్తు ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ జిల్లా కమిటీ సభ్యులు దాసు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి పట్టణంలోని అస్తాబల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం యువత ముందుకు సాగాలని సంఘం పెద్దలు రామ్ చదర్, శంకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు శ్రీనివాస్, వినోద్ కుమార్, బాలరాజ్, అరుణ్ కుమార్, దుర్గాప్రసాద్, మహేష్, కిరణ్ కుమార్, బాలకృష్ణ, ప్రసాద్, రాము, సాయి, సంపత్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఫోరమ్ ఫర్ బెట్టర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు, కార్మిక ఉద్యమనాయకుడు, అట్టడుగు వర్గాల నాయకుడు అని ఫోరం అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహాయ కార్యదర్శి పాండు రంగం, కార్య వర్గ సభ్యులు సాయి వరాల, బహుజన నాయకుడు మల్లయ్య, లింగయాత్ సమాజ్ నాయకులు మల్లికార్జున్ పాటిల్ ప్రభు లింగం తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి సామాజిక కార్యకర్త, న్యాయవాది మహమ్మద్ నిజామోద్దీన్ రషీద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయనతోపాటు న్యాయవాది శ్రీనివాస్ పాల్గొన్నారు.

పటాన్‌చెరు : పటాన్‌చెరు పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలందరూ బాపూజీ అని ప్రేమగా పిలుచుకునే బాబు జగ్జీవన్ రామ్.. స్వాతంత్ర సంగ్రామంలో పాలు పంచుకోవడమే కాకుండా.. తదనంతరం ఏర్పడిన ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేసి ఉత్తమ పరిపాలనదక్షుడిగా ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేశారు. ప్రధానంగా దేశంలోని షెడ్యూలు కులాలు, అనగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. నేటితరం యువతరానికి, ప్రజాప్రతినిధులకు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడన్నారు. కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ బాలయ్య, బీఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని చిట్కుల్ గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి ఆయన, వారి ఉన్నతికి ఎంతో కృషి చేశారన్నారు. కేంద్ర కార్మిక మంత్రిగా పనిచేసిన సమయంలో కార్మికుల సంక్షేమం కోసం పాటుపడ్డారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మురళీ, వెంకటేశ్, రాజ్‌కుమార్, పిఏసిఎస్ చైర్మెన్ నారాయణ రెడ్డి, మాజీ నీటి సంఘం చైర్మెన్ వెంకటేష్, గోపాల్, శ్రీను, రాజు, వెంకటేశ్,ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : జహీరాబాద్ పట్టణంలోని ప్రస్తాపూర్ వద్ద గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే మాణిక్‌రావుతోపాటు టీపీసీసీ నాయకులు వై.నరోత్తం, వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళితుల కోసం కొట్లాడిన, బడుగు బలహీనవర్గాల కోసం పోరాటం చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మెన్ అల్లాడి నర్సింలు, జెడ్పీటసీ రాందాస్, మహమ్మద్ యూసుఫ్, జైపాల్ ,ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మెంబర్ బంటు రామకృష్ణ, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవి కిరణ్, మాజీ కౌన్సిలర్ బండి మోహన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ హాస్య సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శ్రీనివాస్ గుప్తా, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌డెస్క్ : నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు పట్లోల కిష్టారెడ్డి స్వగృహంలో బాబు జాగ్జాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి మాట్లాడుతూ.. కుల రహిత సమాజం కోసం, బడుగు బలహీన అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ కృషి చేశారన్నారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌డెస్క్ : కోహిర్ మండలంలోని చింతఘట్ గ్రామ శివారులో చౌరస్తా రోడ్డులో జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే మాణిక్ రావు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చింతలఘట్ చౌరస్తా లో జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు చేయడానికి చింతల్ గట్టు బాలరాజ్ ప్రధాన పాత్ర పోషిం చారన్నారు. అలాంటి బాలరాజ్ మరణం ఎంతో బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింలు, జడ్పిటిసి రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

ఐడిఏబొల్లారం : బొల్లారం తాత్కాలిక మున్సిపాల్టీ భవనంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి మున్సిపాల్టీ చైర్‌పర్సన్ కొలన్ రోజా బాల్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ సాయికిరణ్‌రెడ్డి, బిల్ కలెక్టర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ యువత నాయకులు వి.ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో యువకులు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు. బీఆర్ఎస్ యువత నాయకులు నాగిరెడ్డి, రవితేజ, చంద్రా, శ్యామ్, జైరాం, చారీ, రంజిత్, చందు, ఉదయ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : స్వాతంత్ర సమరయోధులు, తొలి మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.

ఆందోల్-జోగిపేట మున్సిపల్ కార్యాలయంలో బుధవారం బీఆర్ఎస్ కౌన్సిలర్లు పైతర గారి దుర్గేష్, కోరబోయిన నాగరాజు ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలనేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగ రత్నం గౌడ్, ఉలువల వెంకటేశం, పూర్రా సంతోష్, గోపాలకృష్ణ లు పాల్గొన్నారు. పట్టణంలోని హనుమాన్ చౌరస్తా వద్ద ఆయన చిత్ర పటానికి మాజీ మార్కెట్ చైర్మన్ డీబి. నాగభూషణం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాకురు మాజీ సర్పంచ్ శంకరయ్య, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశం, దుర్గేష్, సాయిలు, నర్సింహ రెడ్డి, లక్ష్మయ్య, శివచందర్, రామక్రిష్ణ తదితులు పాల్గొన్నారు. తహసీల్‌లో వీఆర్ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కల్‌బెమల్ గ్రామపంచాయతీలో సదురు పాలకవర్గం.. అదేవిధంగా మెటల్‌కుంటలో సర్పంచ్ పీటర్ రాజు ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఎంపీడీఓ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. జగ్జీవన్ రామ్ దళితుల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం అలు పెరగని పోరాటం చేశారన్నారు. మండల అధికారులు వీర న్న, రాజేష్, బీఆర్ఎస్ నాయకులు నరసింహారెడ్డి, కల్‌బేమల్ సర్పంచ్ మహిపాల్, అశోక్‌పాటిల్, వార్డ్ మెంబర్ తదితరులు ఉన్నారు.


హత్నూర : మండల పరిధిలోని దౌల్తాబాద్, బోరపట్ల, హత్నూర, గుండ్ల మాచునూర్, తదితర గ్రామాలలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దళిత సంఘాల వివిధ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. భారత తొలి ఉప ప్రధాని, సామాజిక న్యాయం కోసం కృషిచేసిన గొప్ప వ్యక్తి జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు శాంత కుమార్, ఆనంద్ కుమార్, నర్సింలు, కృష్ణ, నవీన్ కుమార్, నాగేష్, మణిదీప్, పవన్ కళ్యాణ్, అశోక్, కమలాకర్, ఆంజనేయులు, శ్రీహరి, ప్రసాద్, అభిషేక్, మహేష్, భాస్కర్, తరుణ్ పాల్గొన్నారు.

ఝరాసంగం : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్ అన్నారు. బీజెఆర్ సంఘం ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేఆర్ అధ్యక్షులు రాయికోటి నర్సింలు, సర్పంచ్ లు బస్వ రాజ్ పాటిల్,శ్రీనివాస్ రెడ్డి, పరమేశ్వర్ పాటిల్ పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి..

నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డి జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పులిమామిడి రాజు బుధవారం బాబు జగ్జీవనరామ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1908 ఏప్రిల్ 5న భోజ్పూర్ (బీహార్)జిల్లాలోని చంద్వ అనే గ్రామంలో బాబు జగ్జీవనరామ్ జన్మించి.. బహు సంఘ సంస్కర్తగా, రాజకీయ వేత్తగా ఎదిగారన్నారు. అంతేకాకుండా భారతదేశంలో కార్మిక శాఖ మంత్రిగా అతి పిన్న వయస్సులో భాద్యతలు చేపట్టాడని గుర్తు చేశారు. భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా ఎన్నో సేవలు అందించారన్నారు. భారత పార్లమెంట్ లో 40ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు చేపట్టడమే కాకుండా భారతదేశ ఉప ప్రధానిగా సేవలు చేశారన్నారు. అంటరాని



వారికీ సమానత్వం కల్పించడం కోసం 1935లో డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలకపాత్ర పోషించారన్నారు. దళిత, హరిజన, గిరిజనుల కోసం ఎంతగానో సేవలు అందించారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు.



సదాశివపేట



పటాన్‌చెరు



సంగారెడ్డి



పటాన్‌చెరు



సంగారెడ్డి



కోహీర్



జోగిపేట



సంగారెడ్డి



ఝరాసంగం



జహీరాబాద్



సంగారెడ్డి



ఐడిఏబొల్లారం



సంగారెడ్డి



నారాయణఖేడ్



జోగిపేట



సంగారెడ్డి



న్యాల్‌కల్



హత్నూర

రాజకీయాల కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం సరికాదు

నవతెలంగాణ-సంగారెడ్డి

రాజకీయాల కోసం పదో తరగతి పేపర్ లీక్ చేయించి.. విద్యార్థులతో జీవితాలతో ఆడుకోవడం సరికాదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ అన్నారు. రాజకీయాల లబ్ధి కోసం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పదో తరగతి విద్యార్థుల పేపర్ లీక్ చేయించడం చాలా దుర్మార్గమన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజల్ని తమ వైపు తిప్పుకోవడం కోసం ఇలా పేపర్ లీక్ చేయించడం సిగ్గుచేటన్నారు. దీనికి తోడు కేంద్రంలో బీజేపీ వచ్చిన తర్వాత విద్యార్థుల మీద



దాడులు దౌర్జనలు పెరిగాయన్నారు. పేపర్ లీక్ చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు రమ్య, జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ ఉన్నారు.

ఘనంగా లంకా దహన కార్యక్రమం

నవతెలంగాణ-జోగిపేట

శ్రీ జోగినాథ రథోత్సవాల్లో భాగంగా మంగళవారం అర్ధరాత్రి దాటాక లంకా దహన కార్యక్రమంలో భాగంగా రావణాసుర భారీ ప్రతిమను దహనం చేశారు. ప్రతీ సంవత్సరం లాగే ఈయేడు కూడా జోగిపేట హై స్కూల్ గ్రౌండ్ లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నియోజకవర్గ పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు వేలాదిగా తరలివచ్చారు. ప్రజల కోసం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ప్రముఖ యూట్యూబర్ పుంజు గ్రౌండ్ వద్దకు వచ్చి యువకులను అలరింపజేశారు. ఈ కార్యక్రమానికి అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఉదయ్ హాజరు కావ డంతో



వారిని జోగినాథ కమిటీ అధ్యక్షులు శివశంకర్, సభ్యులు శాలువా మెమొంటోలతో సన్మానించారు. వారితోపాటు పట్టణ ప్రముఖులను, ఏర్పాట్లలో ఉత్సాహంగా పాల్గొన్న వారిని సన్మానించారు. జోగిపేట సీఐ నాగరాజు నేతృత్వంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

నవతెలంగాణ
మెదక్
గురువారం 06 ఏప్రిల్ 2023



బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి,
ఎమ్మెల్యే మదన్ రెడ్డి
నవతెలంగాణ-నర్సాపూర్



బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు అన్నారు బుధవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని చిల్డ్రన్ పార్క్‌లో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు వేరువేరుగా హాజరై పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ .జడ్పి కోఆప్షన్ మెంబర్ మన్సూర్, నర్సాపూర్ ఎంపీపీ పి వెంకట నర్సింగ్ రావు. తదితరులు ఉన్నారు. అదేవిధంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

రూ.2 లక్షలు రైతు రుణమాఫీ చేస్తాం

నవతెలంగాణ-మెదక్ డెస్క్



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చేగుంట మండలం గొల్లపల్లి గ్రామంలోని కొత్తవల్యా తండా, రెడ్డియ తండా, మిరియాల తండాలో కాంగ్రెస్ ఆత్మగౌరవ యాత్రలో భాగం గా బుధవారం దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనుల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిద్దిపేట జిల్లా సీనియర్ నాయకులు విజయ పాల్ రెడ్డి, కాశ బోయిన శ్రీనివాస్, వడ్ల నవీన్, స్టాలిన్ నర్సింలు, ఫకీర్ మోహన్ నాయక్, మద్దూరి రాజు, మెగావత్ శంకర్ నాయక్‌లు పాల్గొన్నారు.

కిసాన్ మజ్దూర్ రైతు సంఘర్ష్ యాత్రకు తరలిన నాయకులు



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

కార్మిక వ్యతిరేక బిల్లులతో పాటు విద్యుత్ సవరణ బిల్లు 2022ను వెంటనే రద్దు చేయాలనే డిమాండ్‌తో చేపట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి తరలివెళ్లిన సీఐటీయు నాయకులకు టీఎస్‌యూఈఈయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి గుడాల రవీంద్రప్రసాద్ అభినందనలు తెలిపారు. బుదవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చినట్లు తెలిపారు. అలాంటి కార్మిక వ్యతిరేక చట్టాలతో పాటు విద్యుత్ సవరణ చట్టాలను వెంటనే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేవారు. డిమాండ్ల సాధన కోసం ఢిల్లీలోని ఫతే మైదాన్‌లో జరుగుతున్న కిసాన్ రైతు సంఘర్ష్ యాత్రకు మెదక్ జిల్లా నుంచి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ మహెందర్‌రెడ్డి, టీఎస్‌యూఈఈయూ సీఐటీయూ నాయకులు రాజునాయక్, నాగరాజు, హనుమంతులు హజరైనట్లు తెలిపారు. వారికి టీఎస్‌యూఈఈయూ సీఐటీయూ తరపున అభినందనలు తెలిపారు.

మంత్రి పర్యటిస్తే పోలీస్‌స్టేషన్లలో ప్రజలు



పీసీసీ ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ
నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్‌లో మంత్రి పర్యటిస్తే ఇక్కడి నేతలు, ప్రజలు పోలీస్ స్టేషన్లలో ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలంగాణ పీసీసీ ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి హరీశ్‌రావు రామాయంపేట పర్యటనను పురస్కరించుకొని మెదక్ కాంగ్రెస్ నేత బాలకృష్ణను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు అధికారిక పర్యటనకు వస్తున్నారో మెదక్ ప్రజలపై దండయాత్రకు వస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన రామాయంపేట నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని డిమాండ్ చేయడం నేరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష గొంతు వినిపిస్తున్న తనపై కుట్రపూరితంగా మంత్రి హరీశ్‌రావు ఇలా అరెస్టు చేయించారని మండిపడ్డారు. రామాయపేటలో రెండు పడక గదుల ఇళ్ల పంపిణీలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపించారు. టీఆర్‌ఎస్‌కు చెందిన కార్యకర్తలు నేతలకు అర్హత లేకుండా రెండు పడక గదుల గృహాలను కేటాయించారని ఆయన పేర్కొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి
నవతెలంగాణ-తొగుట



బాబు జగ్జీవన్ రామ్ దళిత, పీడిత, అణగారిన వర్గా ల అభ్యున్నతి కోసం కృషి చేశారని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీ డీవో కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి ని పురస్కరించు కుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ ఉప ప్రధానిగా ఎన్నికై దళిత, పీడిత, అణగారిన వర్గాల అభ్యున్నతికి కోసం కృషి చేశారని కొనియాడారు. పేదలకు ఉపయోగపడే ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని దేశానికి వారి సేవలు ఆదర్శవంతమైన పరిపాలన అందించాయని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీవో చందన, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు సిరినేని గోవర్దన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కంది రాంరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు జిడిపల్లి రాం రెడ్డి, ఎంపీటీసీ వేల్పుల స్వామి, నాయకులు కుంబాల శ్రీనివాస్, ఎం రఘోత్తము రెడ్డి,ఎం చంద్రారెడ్డి, మంగ నర్సింలు, శ్రీనివాస్, బక్క కనకయ్య, మాష్టి కనకయ్య, యాదగిరి గౌడ్, నరేందర్ గౌడ్, చిప్ప నర్సింలు, మంతూరి రమేష్, కర్ణాకర్, శ్రీనివాస్ గౌడ్, మంగ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి హరీష్ రావు
నవతెలంగాణ-మెదక్ టౌన్



మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మెదక్ షాదీ ఖానాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొన్నారు. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్, జిల్లా మైనార్టీ అధికారి జమ్లా నాయక్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్లో మైనరిటీల సంక్షేమానికి 250 కోట్ల రూపాయల కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. మెదక్ పట్టణంలో ముస్లిం మైనార్టీలకు 250 ఇల్లు కేటాయించడం జరిగిందని, మిగిలిపోయిన అర్హులైన వారికి కూడా ఇస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కిచెన్ షెడ్ నిర్మాణానికి రూ.20 లక్షలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, బట్టి జగపతి, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

విలేకర్ల కుటుంబాలకు అండగా నేనున్నా

హెల్త్ కార్డులు అందించిన సునీతా లక్ష్మారెడ్డి
నవతెలంగాణ-చిలిపిచేడ్



పుట్టినరోజు సందర్భంగా నర్సాపూర్‌లో బుధవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ సునీతా లక్ష్మారెడ్డి చిలిపిచేడ్ మండల రిపోర్టర్‌లకు హెల్త్ కార్డులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కు అండగా నిలుస్తానని అన్నారు. ప్రాణం ఉన్నంత వరకు ప్రజాసేవలో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో చిలిపిచేడ్ మండల రిపోర్టర్ పాల్గొన్నారు.

ఘనంగా సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-వెల్దుర్తి



తెలంగాణ మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు సునీత లక్ష్మారెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి మరెన్నో జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. రాజకీయంగా ముందుకు సాగేందుకు ఆ భగవంతుడు మంచి ఆరోగ్య బలం అందించాలని కోరుకున్నారు. అనంతరం నర్సాపూర్లో నిర్వహించే జన్మదిన వేడుకలకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, పిఏస్సిఎస్ చైర్మన్ అనంత రెడ్డి, ఎంపీటీసీ మోహన్ రెడ్డి , పడిగే నరసింహులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ గౌడ్, పలువురు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

సునీతారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పబ్బ మహేష్ గుప్తా



నవతెలంగాణ-నర్సాపూర్

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా సునీతారెడ్డికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సన్మానం చేసి పబ్బ మహేష్ గుప్తా సునీత రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శివంపేట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంస్కర్త

- ఎఫ్‌డీసీ చైర్మెన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంస్కర్తగా భారతావనికి విశేష సేవలు అందించారని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి కొనియాడారు. స్వాతంత్ర సమరయోధులు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మనోహరాబాద్ మండలంలోని కాళ్లకల్ గ్రామంలో వంటేరు ప్రతాప్‌రెడ్డి బుధవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ కావించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడిగా సంఘ సంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళు లర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబూ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు ప్రజల స్మృతిలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్‌ల కృషి వల్లనే దేశం లౌకికవాదం, సమానత్వం వైపు పయనిస్తోందన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల్లో వెలుగులు నింపడానికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశారన్నారు. పరిపాలనా దక్షత, ప్రజల పట్ల ఎనలేని ప్రేమ, నిస్వార్థ సేవలతో తిరుగులేని నాయకుడిగా గుర్తింపు పొందారని, ఉప ప్రధానిగా భారత దేశానికి విశేష సేవలు అందించారని తెలిపారు. స్వాతంత్రోద్యమం, సామాజిక సంస్కరణోద్యమాలు కన్న ముద్దు బిడ్డ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని కీర్తించారు. సామాజిక సంస్కరణోద్యమాల్లో జగ్జీవన్‌రామ్ విశిష్టమైన స్థానాన్ని పదిల పరుచుకున్నారన్నారు. అటువంటి ఎందరో మహనీయుల కలలు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సాకారమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్, గ్రామ సర్పంచ్, రాష్ట్ర సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్. టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పురం మహేష్, తాజా మాజీ ఇంచార్జి సర్పంచ్ ఎస్‌వీ కాళీదాసన్, అరుంధతి సేవాసమితి అధ్యక్షులు కరేర్రే కుమార్, సభ్యులు మురళి, నర్సింలు, రామస్వామి, అనిల్, ఉప సర్పంచ్ తుమ్మల రాజు యాదవ్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మెదక్ టౌన్

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యం. గంగాధర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్. బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు గంగాధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతిలు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మరువలేనిదన్నారు, స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉపప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాపయ్య, నగేష్, గట్టేష్, రుక్మచారి, శ్రీనివాస్, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో బుధవారం డాక్టర్ బాబూజగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను అధికారికంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ సమీపంలో ప్రముఖ సంఘ సేవకులు మాజీ ఎంపీటీసీ తమ్మలి రమేష్ ఆధ్వర్యంలో, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సిద్ధరాములు ఆధ్వర్యంలో, గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ అనూష ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం పోరాడిన బడుగు బలహీన వర్గాల నేత, దేశ మాజీ ఉప ప్రధాని, దేశ స్వాతంత్రం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత బాబూజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో రాజేందర్, సీనియర్ అసిస్టెంట్ వినయ్, ఎంపీటీసీలహరి కిష్టారెడ్డి, బాలరెడ్డి, సురేష్, ఉపసర్పంచ్ బాబు, సొసైటీ చైర్మన్లు బాపురెడ్డి, అందె కొండల్ రెడ్డి, మావురంరాజు, బీజ్జాసంపత్, అబ్దుల్ అజీజ్. స్వామి గౌడ్ , వై వెంకటేశం, పంజా మహేందర్, మారుతి, రవీందర్ రెడ్డి, సుధాకర్, సిద్ధరాం రెడ్డి, లక్ష్మీ నర్సింలు, పంజా బాబు, భూమా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను బుధవారం ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి ఎంపీడీవో కార్యాలయం ఆవరణరణలో ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి స్వరూప నరేందర్ రెడ్డి మాట్లాడారు. ఆ మహనీయుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆశయాలను అనుగుణంగా నడుచుకుందామన్నారు. జెడ్పిటిసి రమేష్ మాట్లాడారు పార్లమెంటులో 40 సంవత్సరాలు ఎన్నో పదవులు నిర్వహించి కుల రహిత సమాజం కోసం పోరాడిన వ్యక్తి అన్నారు . పిఏసిఎస్ చైర్మన్ అనంతరెడ్డి మాట్లాడుతూ భారత దేశ తొలి దళిత ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ కొనసాగడం దేశానికే గర్వకారణమన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నరసింహులు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీఓ విగ్నేశ్వర్ అధికారులు అనధికారులు పాల్గొన్నారు

నవతెలంగాణ-మెదక్ డెస్క్

చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎంపీపీ మాసుల శ్రీనివాస్ బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవీ, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, వడియారం ఎంపీటీసీ బక్కి లక్ష్మీ రమేష్, టీఎస్ ఎంఆర్పిఎస్ నాయకులు ఎర్ర యాదగిరి, నాయకుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.











జాతీయస్థాయి అవార్డులను అందుకున్న నాలుగు పంచాయతీలు







నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

దీన్ దయాల్ ఉపాధ్యాయ సతత్ వికాస్ పురస్కారాల ప్రదానోత్సవాన్ని బుధవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావ్ చేతుల మీదుగా అందజేశారు. జాతీయ జాతీయ దీన్ దయాల్ పంచాయతీ అవార్డులకు మనోహరాబాద్ మండలంలోని పోతారం, గౌతోజిగూడ, కోనాయిపల్లి (పీటి), మనోహరాబాద్ గ్రామాలకు అవార్డులు వచ్చాయి. దాంతో బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచ్‌లకు మంత్రి హరీశ్‌రావ్ శాలువాలతో సత్కరించి అవార్డులను అందజేశారు. భవిష్యత్తులో గ్రామపంచాయితీలు మరిన్ని అవార్డులను అందుకునే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోనాయిపల్లి సర్పంచ్ బాషబోయిన ప్రభావతి, కార్యదర్శి నవీన్‌కుమార్, పోతారం సర్పంచ్ బడికోలు మాదవరెడ్డి, కార్యదర్శి రజిత, గౌతోజిగూడ సర్పంచ్ బొడ్డు వెంకటేశ్వర్లు, కార్యదర్శి నందిని, మనోహరాబాద్ సర్పంచ్ చిట్కుల్ మిపాల్‌రెడ్డి, కార్యదర్శి రూపగౌడ్‌లను మంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా కోనాయిపల్లి)పీటీక్మి ఉపసర్పంచ్ మన్నె ధర్మేందర్, రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్‌ను గ్రామాభివృద్ధికి కృషి చేసినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఇందులో గౌతోజిగూడ ఉపసర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణుకుమార్, పోతారం గ్రామ కమిటి అధ్యక్షులు బడికోలు పప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ వీరేశంలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవెందర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, రమేశ్, ఎఫ్‌డీసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డీపీఓ సాయిబాబా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మీటింగ్‌లో ఆకట్టుకున్న మునిసిపల్ చైర్మన్ స్పీచ్

- పట్టణ మౌలిక వసతుల గురించి స్పష్టంగా మంత్రికి విన్నపం
- రామాయంపేట రెవెన్యూ డివిజన్, డిగ్రీ కళాశాల అవసరమన్న చైర్మెన్



నవతెలంగాణ-రామాయంపేట

డబుల్ బెడ్ రూమ్ పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ స్పీచ్ పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. బుధవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమం రామాయంపేటలో అట్టహాసంగా నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హాజరయ్యారు. బహిరంగ సభలో ప్రారంభ ఉపన్యాసం చేసిన చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్.. రామాయంపేట పట్టణానికి అవసరమైన మౌలిక వసతుల గురించి స్పష్టంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఇచ్చిన తొమ్మిది కోట్ల రూపాయలు సరిపోవడంలేదని, పట్టణానికి ఇంకా అభివృద్ధి నిధులు అవసరం ఉన్నాయని ఆయన ఉపన్యాసంలో పేర్కొన్నారు. ప్రధానంగా నూతనంగా ఏర్పడిన రామాయంపేట మున్సిపాలిటీకి ఆమ్లెట్ గ్రామాలుగా ఉన్న గొల్పర్తితో పాటు రామాయంపేట, కోమటిపల్లి గిరిజన తండాలు, పట్టణంలోని బీసీ కాలనీతోపాటు వెనుకబడిన కాలనీలలో మౌలిక వసతులకు పెద్ద ఎత్తున నిధులు అవసరం ఉందని మంత్రికి వివరించారు. ముఖ్యంగా రామాయంపేట ప్రజలు ఎంతో కాలంగా అడుగుతున్న రెవెన్యూ డివిజన్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని మంత్రికి విన్నవించారు. వాటి అవసరాన్ని వివరించారు. మంత్రి హరీశ్‌రావు మాట్లాడేటప్పుడు ప్రత్యేక నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. కానీ రెవెన్యూ డివిజన్, డిగ్రీ కళాశాల ప్రస్తావన తీసుకురాలేదు.

ప్రాణం ఉన్నంతవరకు ప్రజలకు సేవ చేస్తా

మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి
జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్



గొంతులో ప్రాణం ఉన్నంతవరకు ప్రజలకు సేవలు అందిస్తానని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డి నివాసం వద్ద సునీత రెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు సునీత రెడ్డి అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు సునీత రెడ్డి అభిమానులు భారీగా తయారు చేసి తీసుకువచ్చిన గజమాలను క్రేన్ సహాయంతో సునీత రెడ్డి మెడలో వేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి సునీత రెడ్డి నివాసం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు .అనంతరం ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలో బిఆర్ఎస్ నాయకులను అభిమానులను ప్రజలను ఉద్దేశించి సునీత రెడ్డి మాట్లాడుతూ. తన జీవితం నియోజకవర్గంలోని ప్రజల సేవకే అంకితం చేస్తానన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ రెడ్డి, సునీత రెడ్డి నివాసానికి వచ్చి సునీత రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అదేవిధంగా నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు సునీత రెడ్డి అభిమానులు నర్సాపూర్ భారీగా తరలివచ్చి సునీత రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయిముద్దీన్, నాయకులు సత్యం గౌడ్, చంద్రశేఖర్, సూరారం నరసింహులు, ఆయా గ్రామ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం





నవతెలంగాణ-పాపన్నపేట

అర్ధరాత్రి తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ జిల్లా పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు పాపన్నపేట మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేసి రాస్తారోకో నిర్వహించి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. టీఎస్పీఎస్సీ ప్రశ్నా పత్రాల లీకేజీ, పదవ తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారాన్ని నిర్వహిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించతలపెట్టిన కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేసి తీసుకు వెళ్లడం జరిగిందని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. నిరుద్యోగులు అందరు ఎన్నో ఆశలతో రాసిన ఎగ్జామ్ ప్రశ్నాపత్రాల లీకేజీలతో నిరుద్యోగుల ఆశలను ఆవిరి చేశారన్నారు. అదేవిధంగా లీకేజీ వ్యవహారంలో ముమ్మాటికి కేటీఆర్ పాత్ర కూడా ఉందని బిజెపి నాయకులు ఆరోపించారు. బేషరతుగా రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పదవ తరగతి ప్రశ్నాపత్రాలను కూడా కాపాడ లేని మంత్రి సబితా రెడ్డి తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఇంకా ముమ్ముందు అనేక పోరాటాలకు భారతీయ జనతా పార్టీ శ్రీకారం చుడుతుందదన్నారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆకుల సుధాకర్ నారాయణ శ్రీరామ్ నరేష్ కుమార్ సుంకరి కిష్టయ్య మండల నాయకులు వడ్ల బిక్షపతి నీరుడి సాయిలు చంద్రయ్య గౌస్ పాషా ప్రకాష్ నాయక్ దుర్గయ్య మోహన్ రావు శ్రీనివాస్ రెడ్డి నరేష్ జగదీష్ శ్రావణ్ యుగంధర్ ఏసు అరుణ్ సుధాకర్ భూషణం బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ వల్లాస్ మల్లేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తదితరులు ఉన్నారు.

పేదింటి వధువుకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మెదక్ డెస్క్



చేగుంట గ్రామానికి చెందిన పేద కుటుంబీకులైన నూతన కంటి అరుణ కూతురు సరిత వివాహానికి వాసవి క్లబ్ జోన్ చైర్మన్ పరంజ్యోతి రూ, 5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర యాదగిరి, కాంటాక్ట్ జూకంటి రాజు, వార్డు సభ్యులు వెంకటేష్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి, డైరెక్టర్ రఘురాం పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

ఎస్ఎఫ్ఐ పట్టణ బాధ్యులు అజయ్ కుమార్
నవతెలంగాణ-మెదక్‌టౌన్



ఎస్ఎఫ్ఐ రామయంపేట్ టౌన్ బాధ్యులు సంజీవ్‌ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఎస్ఎఫ్ఐ పట్టణ బాధ్యులు అజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. గతంలో హరీశ్‌రావు రామయంపేట్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చారు. కానీ ఇప్పటికీ రామాయంపేటలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలేదన్నారు. ఎస్ఎఫ్ఐ రామాయంపేట బాధ్యుడిని పోలీసులు బుధవారం అరెస్ట్ చేయడంతో ఆయన మండిపడ్డారు. ఈ అక్రమ అరెస్టును ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుదన్నారు. అక్రమ అరెస్టులు చేసినంత మాత్రాన ఎస్ఎఫ్ఐ ఉద్యమం ఆగదన్నారు. ఇప్పటికే మెదక్ జిల్లాలో డిగ్రీ కళాశాలలు లేక ఎక్కువ మంది విద్యార్థులు చదువుకోటానికి దూర ప్రదేశాలకు వెళ్తున్నారన్నారు. రామాయంపేట్‌లో డిగ్రీ కళాశాల లేనందున మెదక్ జిల్లా కేంద్రానికి వస్తున్నారన్నారు. మెదక్ జిల్లాలో ఒకటే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉండడం వలన విద్యార్థులు చాలా మంది చదలేకపోతున్నారన్నారు. వెంటనే హరీష్ రావు ఇచ్చిన మాట నిలబెట్టుకొని రామాయంపేటలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. అలాగే అరెస్ట్ చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులను విడుదల చేయాటి డిమాండ్ చేశారు.

బాలవికాస సేవలు అభినందనీయం



నవతెలంగాణ-దుబ్బాక

ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలన్న లక్ష్యంతో బాలవికాస అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎంపిపి కొత్త పుష్పలత కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాకలో వారు మాట్లాడారు. బుధవారం అక్బర్ పేట భూంపల్లి మండలం చౌదర్ పల్లిలో సోపార్ కెనడా, సిఎస్ఆర్ ప్రాజెక్ట్, బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి ప్లాంటును ఎంపీపీ పుష్పలత కిషన్ రెడ్డి ప్రారంభించారు. బాలవికాస సంస్థ, సర్పంచ్ కుమ్మరెంకు కుమార్, గ్రామస్తుల సహకారంతో రూ.5 కే 20 లీటర్ల శుద్ధజలాన్ని ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. బాలవికాస సీనియర్ మేనేజర్ కే.ప్రతాపరెడ్డి, ప్రాజెక్టు కోఆర్డినేటర్ వై.బాలమోహన్ రెడ్డి, కోఆర్డినేటర్ ఎస్ విమల్, ఉప సర్పంచ్ అచ్చంగారి అరుణ ఇస్తారి, వార్డు సభ్యులు బాలమణి, వెంకటస్వామి పర్యయ్య పంచాయతీ సెక్రెటరీ సి హెచ్.కిషన్, బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు చింతల కృష్ణ, పలువురున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన సల్ల బాల్ రాజు(55) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మర్కుక్ జడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం ,వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణ యాదవ్,, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్‌లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ర్యాకం స్వామి , రాజు, హరిశంకర్, భిక్షపతి, గోవర్ధన్, కృష్ణ, రామచంద్రం తదితరులున్నారు.

పేపర్ లీకేజీ ముమ్మాటికీ బీజేపీ కుట్ర



నవతెలంగాణ-తొగుట

తెలంగాణ ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయడానికి బీజేపీ అగ్రనాయకత్వం చేసిన కుట్రలో భాగమే పేపర్ లీకేజీల వ్యవహారమని, పథకం ప్రకారమే పేపర్ బయటకు వచ్చిందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో బీజేపీ నాయకులు చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిఎస్పిఎస్సీ పేపర్ లీకేజీలో వున్న వ్యక్తికి బీజేపీ నాయకులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని గతంలో అనేక ఫోటోలు బయటకు వచ్చాయని, తాజాగా పదవ తరగతి ప్రశ్న పత్రాల లీకేజీల వెనక బీజేపీ నాయకుల హస్తం ఉందని ఆరోపించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆటలు ఇక సాగవని,పరీక్షలు సక్ర మంగా నిర్వహణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి,నాయకులు కుంభం రఘోత్తమ్ రెడ్డి, మంగ నర్సింలు, కిరణ్ కుమార్ రెడ్డి, హన్మంతరెడ్డి, నరేందర్ గౌడ్, బండారు స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిఘా నీడలో అనంతగిరిపల్లి



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

నిఘానీడలో ఉన్న గ్రామాలలో క్రైంరేటు బాగా తగ్గుతుందని ఒక్క కెమెరా 100 మంది పోలీసు అధికారులతో సమానంగా పని చేస్తుందని గజ్వేల్ ఏసిపి రమేశ్ తెలిపారు. బుధవారం వర్గల్ మండలంలోని అనంతగిరిపల్లి గ్రామంలో రాసీ సీడ్ పరిశ్రమ సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గౌరారం. ఎస్ఎస్ఐ సంపత్ కుమార్‌తో కలసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రతి ఒక్కరు స్నేహభావంతో ముందుకు సాగాలని గొడవలు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి తమపని తాము చేసుకుంటు సమాజంలో శాంతి భద్రతలను కాపాడాలని కోరారు. నిఘా నీడలో గ్రామం ఉందని ఏ వీధిలో గొడవలు జరిగినా తప్పు చేసిన వారు దొరికిపోతారని చెప్పారు. చరవాణిలలో జరిగుతున్న మోసాల పట్ల ప్రజలు విధిగా జాగ్రత్తలు వహించాలన్నారు. గుర్తు తెలియని వారు పంపే లింలకులను పట్టించుకోవద్దన్నారు. గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం ఉందని రాబోవు ఎలక్షన్‌లలో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. గ్రామంలో ఉన్న బెల్టు శాపులను మూసి వేయించాలని కోరుతున్నట్టు ఎప్పాం. ఎస్ఐ మాట్లాడుతూ క్రైంఫ్రీ గ్రామంగా అనంతగిరిపల్లి ముందు వరుసలో నిలవాలని చెప్పారు. మీకు ఎలాంటి సమస్య వచ్చినా పోలీసు వారి సహకారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి అప్పిడి సునీత, ఎంపీటిసి సభ్యుడు వెంకటేశ్ గౌడ్, ఉపసర్పంచి కనకరాజు, పరిశ్రమ ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు తదితరులున్నారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటాం

నవతెలంగాణ-సిద్ధిపేట



నారాయణరావు పేట మండల పరిధిలోని లక్ష్మీదేవి పల్లి గ్రామంలో కొడకండ్ల మల్లయ్య(65) బుధవారం అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు స్వప్న ప్రభాకర్ వారి కుటుంబాన్ని పరామర్శించి, రూ 2 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జైపాల్ , బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లేష్, మహిపాల్, లక్ష్మారెడ్డి, భాస్కర్, పరుశరాములు, తదితరులు పాల్గొన్నారు.


పుస్తె మట్టెలు అందజేత

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన చాకలి మంజుల-శ్రీనివాస్‌ల మేనకోడలు పూజిత, కుమారుడు శివకుమార్ వివాహానికి బుధ వారం బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సేవ చేయడం ఎంతో సంతృప్తినిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొట్టాల మహేష్, తదితరులున్నారు.

రెడ్ల ఆత్మీయ సమ్మేళనం వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ




నవతెలంగాణ-చేర్యాల

రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 8 న సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని బైరి అంజయ్య గార్డెన్‌లో జరిగే రెడ్ల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని రెడ్ల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ జక్కి రెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. చేర్యాల పట్టణ కేంద్రంలో బుధవారం ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్లకు రూ.5 వేల కోట్లతో చట్టబద్ధతతో కూడిన రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ప్రతి ఏటా రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, విదేశీ విద్యా నిధి పథకాన్ని ప్రతి పేద రెడ్డి విద్యార్థికి అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఉన్న 36 జనరల్ గురుకులాలను వందకు పెంచాలని, ప్రతి రైతుకు రూ.5 లక్షల హెల్త్ కార్డు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాదులో రెడ్డి సంక్షేమ భవనానికి 5 ఎకరాల స్థలం కేటాయించి, రూ. 10 కోట్లు నిధులు కేటాయించాలని, రైతు బీమా పథకాన్ని వయస్సుతో నిమిత్తం లేకుండా అందరికీ వర్తింపచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపారాణి- శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, నాయకులు పుర్మ ఆగం రెడ్డి, బొల్లు ఎల్లారెడ్డి,నర్ర అంజిరెడ్డి, నర్సింహారెడ్డి, కొండల్ రెడ్డి, దొడ్లోని రాజిరెడ్డి,బర్రె శ్రీనివాస్ రెడ్డి, బొడిగం గాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, అంకుగారి శశిధర్ రెడ్డి,లక్ష్మారెడ్డి,గూడ రాజి రెడ్డి, ఆముదాల రాజు తదితరులు పాల్గొన్నారు.

లక్ష హనుమాన్ చాలీసా అద్భుత కార్యక్రమం

నవతెలంగాణ-గజ్వేల్



శ్రీరామకోటి భక్త సమాజం నిర్వహిస్తున్న లక్ష హనుమాన్ చాలీసా పారాయణ మహా యజ్ఞంలో భాగంగా బుధవారం కిరాణా వర్తక సంఘంలో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో హనుమాన్ చాలీసాను సామూహికంగా పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు సిద్ధి బిక్షపతి, కార్యదర్శి దూబకుంట మైత్రాములు, మర్యాల శ్రీను, కాపర్తి వైకుంఠం, దూబకుంట ప్రభాకర, నంగునూరి సత్యనారాయణ, ఎర్రం శ్రీనివాస్, అంతునూరి శివకుమార్, తోట భిక్షపతి, జగ్గారి శ్రీహరి పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

























నవతెలంగాణ-మర్కుక్

భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ రైటర్ అయితే,బాబుజగ్జీవన్ రాం ఫైటర్‌గా నిలిచి దళితులకు హక్కులు సాధించి పెట్టారని మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ నాయకులు జాలని యాదగిరి, ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు అన్నారు. బుధవారం చేబర్తిలో మహనీయుల జయంతి ఉత్సవాలు కమిటీ కన్వీనర్ జాలని యాదగిరి అధ్వర్యంలో ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ పాండు గౌడ్ అధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రాం 116 జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయంతీల వద్ద సర్పంచుల అద్వర్యంలో జగ్జీవన్ రాం వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిని కృష్ణ, చేబర్తి సర్పంచ్ ఆశోక్, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఎంపీటీసి కృష్ణ యాదవ్, పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్, నాయకులు బి.మహేష్, బాలకృష్ణ, ఎస్.భాస్కర్, బాలనర్సయ్య, కర్ణాకర్, రాంబాబు, రాజశేఖర్, తదితరులున్నారు.

నవతెలంగాణ-ములుగు

స్వతంత్ర సమరయోధుడు భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, సిద్దిపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బోడకంటి వెంకటేశ్వర్లు బుధవారం ములుగు మండల కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడిగా సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలు అందించారని గుర్తు చేస్తూ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కుఘన నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబూ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు ప్రజల స్మృతిలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ ములుగు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జహంగీర్, సిద్దిపేట జిల్లా డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి, ఎంపీపీ లావణ్య అంజన్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర యూత్ వింగ్ నాయకుడు జుబేర్ భాష, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు

నవతెలంగాణ-మిరుదొడ్డి

భావితరాలకు ఆదర్శప్రాయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఎంపీపీ సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి అన్నారు. మండల వ్యాప్తంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు పూలమాలు వేసి జయంతిని నిర్వహించారు. అంతకుముందు ఎంపీడీవో కార్యాలయం వద్ద బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాములు, టిఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి, కుమార్, రాధాకృష్ణ, మల్లయ్య పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ -గజ్వేల్

దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని, సమాజ హితం కోసం వారు చేసిన సేవలు మహోన్నతమైనవని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి కొనియాడారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ చితత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా గుర్తింపు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జక్కియుద్దీన్, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, కౌన్సిలర్లు పంబాల అర్చన శివకుమార్, బొగ్గుల చందు, కూరాకుల శ్రీనివాస్ రహీమ్, ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు నంగునూరు విజయలక్ష్మి సత్యనారాయణ, షరీఫ్ ఉమర్, సెక్షన్ హెడ్స్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ లకావత్ మానస సుభాష్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమార్ స్వామి, ఎంపీఓ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ రవీందర్రావు పాల్గొన్నారు. మీర్జాపూర్, వంగ రామయ్య పల్లి, పందిళ్ళ, నాగారం, మడద, రాములపల్లి, జిల్లాల గడ్డ, గాంధీనగర్ తోటపల్లితోపాటు పలు గ్రామాలలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను సర్పంచులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తరాల లతా మహేందర్, విజయలక్ష్మి ,తోడేటి రమేష్, బత్తుల సునీత శ్రీనివాస్, గీకురు రాజేశ్వరి, గంగం మదన్ మోహన్ రెడ్డి , దుంద్రా భారతి ,పోలవేణి లత తదితరులు పాల్గొన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కెడం లింగమూర్తి ,జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తారి రవీందర్, ఎంపిటిసి ఎండి హసన్ , మైదం శెట్టి వీరన్న, మండల అధ్యక్షులు బంక చందు, పచ్చిమట్ల రాధ, కౌన్సిలర్ వల్లపు రాజు, పున్నసది, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

మాజీ ఉప ప్రధాని డా:జగ్జీవన్ రామ్ జీవితం భావి తరాలకు ఆదర్శనీయమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో వైస్ ఎంపీ పీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డితో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి, జాతికి ఆయన చేసిన సేవలను స్మరిస్తూ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దళిత,పీడిత,అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. మండల పార్టీ మాజీ అధ్యక్షులు కుంభాల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బక్క కనకయ్యలు మాట్లాడుతూ దళిత, పీడిత వర్గాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు బోధనం కనకయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, ఎంపీటీసీ వేల్పుల స్వామి, కో అప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్, పీహెచ్సీ సూపర్ వైజర్లు స్వామి, శ్యామల, నాయకులు ఎం రఘోత్తము రెడ్డి, ఎం.చంద్రారెడ్డి, మంగ నర్సింలు, శ్రీనివాస్, మాష్టి శ్రీనివాస్, యువజన అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్, కిరణ్ కుమార్ రెడ్డి, యాదగిరి గౌడ్, నరేందర్ గౌడ్, చిప్ప నర్సింలు, మంతురి రమేష్, కర్ణాకర్, శ్రీనివాస్ గౌడ్, జంగిడి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

బ్రిటిష్ శత్రువులను మట్టి కరిపించి భారతదేశానికి విజయాన్ని సాధించిన భారత సేనకు మంత్రిగా ధీరోదాత్తతను ప్రదర్శించి, యావత్ భారత ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా బాబు జగ్జీవన్ రామ్ ఉన్నారని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. బుధవారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ భారత పార్లమెంటులో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా, ఉప ప్రధానిగా కూడా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కొంకటి నళిని దేవి రవి , బోజు రమాదేవి ,కోమటి స్వర్ణలత , పెరుక భాగ్య రెడ్డి , పున్న లావణ్య , చిత్తరి పద్మదొడ్డి శ్రీనివాస్ ,బొల్లి కల్పన శ్రీనివాస్ ,వల్లపు రాజయ్య , మిర్యాలరమేష్ ,బొజ్జ హరీష్, వాల సుప్రజ నవీన్, మాజీఎంపీప,కో ఆప్షన్ సభ్యులు, ఐలేని శంకర్ రెడ్డి ,బొల్లం శ్రీలత , నాగరాజు , గడిపే సారయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బుధవారం చేర్యాల పట్టణ కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్



విగ్రహం ఎదుట మున్సిపల్ పాలక వర్గం ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు మంగోలు చంటి,ఆడెపు నరేందర్,పచ్చి మడ్ల సతీష్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు నాగేశ్వరరావు,ఇంచార్జి కమిషనర్ జె. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - సిద్దిపేట

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు ,కమిషనర్ సంపత్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు , కౌన్సిల్ సభ్యులు బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జగ్జీవన్ రావ్ చేసిన సేవలను కొనియాడారు.

నవతెలంగాణ-నంగునూరు

దళిత అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారని జడ్పీటీసీ తడిసిన ఉమా, ఎంపీపీ జాప అరుణాదేవిలు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని, మంత్రి, భారతరత్న, డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ 116 జయంతి వేడుకలు మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జయంతి పురస్కరించుకుని పండ్లు, ఫలాలు,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ సోసైటి రైతు ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, రాజగోపాల్ పేట ఎస్సై రాజు గౌడ్, సోసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, సోసైటి డైరెక్టర్లు, రైతు బంధు సమితి నాయకులు, జగ్జీవనన్ రాం కమిటీ, దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని, దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని బుధవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 17వ వార్డులో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి పూలమాలలు వేశారు. జగ్జీవన్ రామ్ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. కౌన్సిలర్ పులిగారి కల్పన ఎల్లం, ఏఎంసీ వైస్ చైర్మన్ చెక్కపల్లి పద్మయ్య, బిఆర్ఎస్ సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గుండవెల్లి ఎల్లారెడ్డి, బిఆర్ఎస్ దుబ్బాక పట్టణ అధ్యక్షుడు వంశీకృష్ణ గౌడ్, జగ్జీవన్ రామ్ సంఘ అధ్యక్షుడు ఇస్తారి గల్ల ఎల్లం, సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ జగదేవపూర్

బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జగదేవపూర్ మండల వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత హక్కుల గొంతుక, భారత మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రావమ్ జయంతి వేడుకలు పలు ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించారు. వివిధ గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేశం గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఉపసర్పంచ్‌లు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారుజ.

బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-చేర్యాల

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ అరెస్టుకు నిరసనగా మండల కేంద్రంలోని అంగడి బజారు జాతీయ రహదారిపై బుధవారం బీజేపీ మండల అధ్యక్షులు కాశెట్టి పాండు పటేల్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ చేస్తున్న అక్రమాలను నిలదీస్తున్నందున బండి సంజయ్ కుమార్‌ను అర్ధరాత్రి కరీంనగర్‌లో అక్రమంగా అరెస్టు చేసి బొమ్మల రామారం తరలించారని తెలిపారు. లీకేజ్ అండ్ ప్యాకేజీలో బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్ట దిగజారడంతో సమస్యను పక్క దారి పట్టించేందుకే సంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేశారని, ఈ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్, పోతుగంటి రామదాసు,



జిల్లా కార్యదర్శి రేకులపల్లి విజయ లక్ష్మీ సీనియర్ నాయకులు ముచ్చంతల సిద్ధారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆరెల్ల సురేందర్, మండల కోశాధికారి ఉత్కం భాను,ఓ బీ సీ మండల అధ్యక్షులు అప్పల బాబు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నిమ్మ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

బండి సంజయ్ కుమార్ అరెస్టుకు నిరసనగా ధర్నా చేయకుండా బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి నర్ర మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కాటం సురేందర్, రాష్ట్ర నాయకుడు అంకుగారి శశిధర్ రెడ్డి, తడక లక్ష్మణ్ ఉన్నారు.



ఘనంగా సునీత లక్ష్మారెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డి జన్మదినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గుమ్మడిదల మాజీ ఉపసర్పంచ్ మూడుచింతల నరేందర్ రెడ్డితో పాటు ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు వెళ్లి గజ మాలవేసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ దయానంద్, గుమ్మడిదల వార్డు సభ్యులు ఆకుల ఆంజనేయులు, అతినారం రాము, నాయకులు దాసరి ఆంజనేయులు యాదవ్, నంద్యాల రవికాంత్ రెడ్డి, ఎండి గౌస్, కవ్వం రవీందర్ రెడ్డి, కాలకంటి రాజిరెడ్డి, నిమ్మ సంతోష్ రెడ్డి, చిమ్ముల శ్రీనివాస్ రెడ్డి, సప్పటి భాస్కర్, ఎండి సాదిక్, కొత్త కృష్ణ, శ్రీకాంత్ చారి, భాస్కర్, సత్తార్, ముత్యంరెడ్డి, ఫజల్, ఫైజల్, అమీర్, మజర్ తదితరులు పాల్గొన్నారు.



దేవి ప్రసాద్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఆత్మకూర్ నాగేష్

నవతెలంగాణ-సంగారెడ్డి, సదాశివపేట

తెలంగాణ బెవరేజ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, టీఎన్జీఓ మాజీ ప్రెసిడెంట్, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు దేవీ ప్రసాద్‌కు బుధవారం రోజున బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆత్మకూరు నాగేష్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. నాగేష్‌తోపాటు ఉమ్మడి మెదక్ జిల్లా టీఎన్జీఓ నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చర్చి నిర్మాణానికి పులిమామిడి రాజు ఆర్థిక సాయం

నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలంలోని మల్లేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చి కోసం మల్లేపల్లి గ్రామ చర్చ్ నిర్మాణ కమిటీ వారు బుధవారం పులిమామిడి రాజును కలిసి సాయం చేయాలని కోరారు. ఇందుకు ఆయన వెంటనే స్పందించి.. రూ.51,000 విరాళంగా చర్చ్ నిర్మాణ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అడగగానే ఏ మాత్రం కాదనకుండా రూ.51000 ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు. ఆ ఏసుప్రభు ఆశీస్సులు ఆయనపై ఎల్లవేళలా ఉంటాయన్నారు.

చెక్ డ్యామ్ తెగి.. రైతులకు ఇబ్బందులు

- రెండేండ్లైనా పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మెటల్ కుంట గ్రామ శివారులో గల చెక్‌డ్యామ్ రెండేండ్ల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్నది. దీంతో నాటినుంచి రైతుల పొలాల్లోకి వరద నీరు వచ్చి పంట మొత్తం దెబ్బతింటున్నది. అయినప్పటికీ అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. అప్పులు తెచ్చి పెట్టిన పెట్టుబడి మొత్తం నీటిపాలు అవుతున్నదని మెటల్‌కుంట గ్రామ రైతు అయ్యప్ప రెడ్డి వాపోతున్నాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. చెక్ డ్యామ్‌కు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ ఆందోళనలు

- పలుచోట్ల ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం
- బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-హత్నూర

పదో తరగతి హిందీ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహరంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌ను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ నాయకులు నిరసన ర్యాలీలు, ఆందోళనలు చేపట్టారు. పలుచోట్ల ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అప్రజాస్వామికంగా బండి సంజయ్‌ను అరెస్టు చేశారని ఆరోపించారు. కాగా పలు చోట్ల ఆందోళనలు జరగకుండా బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.

బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ బీజేపీ హత్నూర మండల అధ్యక్షులు నాగప్రభు గౌడ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని దౌల్తాబాద్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్‌లు హాజరై మాట్లాడారు. వరుస లీకేజీలతో తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగస్తుల, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నదన్నారు. ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిలను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్‌సి పేపర్ లీక్‌తో రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ బండి సంజయ్‌కి సంబంధం ఉందని అర్ధరాత్రి అక్రమ అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కుట్ర లు పండిన బీజేపీ ప్రభుత్వం భయపడలేదన్నారు. నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శంకర్, బీజేవై ఎం నర్సాపూర్ కన్వీనర్ నిఖిల్ గౌడ్, పార్టీ నాయకులు హనుమంతు, నవీన్, సతీష్, రవి, మల్లేష్,ప్రవీణ్ గౌడ్, ప్రభాకర్, క్రిష్ణ, బాలేష్, రాంచందర్, నాగరాజు, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : బండి సంజయ్ అరెస్టును, సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు రవిశంకర్, బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులను ఖండిస్తూ.. బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సంద ర్భంగా బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి విక్రమ్ శంకర్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రజల కోసం పోరాడుతుంటే.. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ మొండి వైఖరి వహిస్తున్న దన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి బిజెపి నాయ ఎకులు జిల్లా కార్యదర్శి మురళిదర్ రెడ్డి, ఎస్సీ మొర్చ జిల్లా అధ్యక్షులు అశ్వంత్, బీజేవైఎం అధ్యక్షులు పవన్ ముదిరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, మన్నె రవీందర్, సిహెచ్ వినోద్, పిడి సందీప్, పోలీస్ శేఖర్, చందు గౌడ్, మల్లేపల్లి మహేష్, మట్టం శ్రీకాం త్, మీనగౌడ్,మరెళ్ళి రవి కుమార్,లింగ మూర్తి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్ట్‌కు నిరసనగా బీజేపీ నాయకులు ఆందోళనలు చేయకుండా.. పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అరెస్టయిన నాయకులు మాట్లాడుతూ.. బండి సంజయ్‌ను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. తక్షణమే ఆయనను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో జిల్లా నాయకులు ప్రభాకర్ గౌడ్, ప్రభాత్, కొత్త శ్రీనివాస్. జగన్నాధం. జోగిపేట పట్టణ అధ్యక్షులు సాయి, నాయకులు నవీన్, సుమన్, సాయినాథ్, అజిత్. నరేష్.శివచ్చందర్, నర్సింలు,రమ ణ, మహేందర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ బీజేపీ మండల నాయకులు గంగ్వార్ చౌరస్తా రోడ్డులో నిరసన చేపటగా.. వెంటనే హద్నూర్ ఎస్ఐ వినయ్ కువార్ ఆధ్వర్యంలో నిరసన కారులను స్టేషన్‌కు తర లించారు. అరెస్టు అయిన వారిలో బీజేపీ నాయకులు ఏక్నాథ్, మల్లేష్, ఈరన్న, నరసింహులు, ధనరాజ్ ఉన్నారు.

గుమ్మడిదల : ప్రశ్నించే గొంతును అరెస్టులతో ఆపలేరని బీజేపీ మండల అధ్యక్షుడు చింతల యాదగిరి అన్నారు. మండల బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. బండి సంజయ్ దుర్మార్గమని.. దీన్ని వ్యతిరేకిస్తూ నిరసన చేపట్టాలనుకున్న తమను ముందస్తు అరెస్టు చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. మాజీ మండల అధ్యక్షుడు నర్సంపల్లి రాజిరెడ్డి, నాయకులు ఉదయ్‌కుమార్, రాఘవరెడ్డి,రవీందర్ రెడ్డి, మాధవరెడ్డి, అంజిరెడ్డి, ముత్యాలు, రామిరెడ్డి, తదితరులు ఉన్నారు.

పటాన్‌చెరు : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్ట్ అప్రజాస్వామికమని బీజేపీ జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్టును తీవ్రంగా ఖండించారు. ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలని చూడడం, ప్రభుత్వ తప్పులు ఎత్తి చూపిన బీజేపీ నాయకుల పట్ల క్రూరంగా వ్యవహరించడం కేసీఆర్ ప్రభుత్వ పాలన విధానంగా మారిపోయిందని విమర్శించారు. ఒక ఎంపీని ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండానే ఏ కేసులో అరెస్టు చేస్తున్నామో చెప్పకుండా పోలీసులు ఈ విధంగా సంజయ్ బలవంతంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. బండి సంజయ్‌ను విడుదల చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బి నాగరాజు యాదవ్. అంగడి బాలరాజు. మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

జిన్నారం : బీజేపీ మండలాధ్యక్షుడు రాజి రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను బిజెపి శ్రేణులు దహనం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు కేసీఆర్ దిష్టి బొమ్మతో శవయాత్రను నిర్వహించారు. తదనంతరం దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు ప్రతాప్ రెడ్డి, నర్సింగరావు, జగన్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలన రాజ్యమేల ఎతుందన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ పాలనకు ప్రజలు పట్టడం కట్టడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.



హత్నూర



పటాన్‌చెరు



సంగారెడ్డి



జోగిపేట



న్యాల్‌కల్



గుమ్మడిదల



జిన్నారం

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. స్వేచ్ఛ కోసం పోరాడుతూ, అణగారిన వర్గాల గొంతులను తీసుకు వచ్చే రాజకీయ నాయకుడిగా, సామాజిక సంస్కర్తగా బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు, వార్డు సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

కల్హేర్ : మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో, కల్హేర్ మండలంలోని మార్డి గ్రామంలో స్థానిక గ్రామ సర్పంచ్ వీజీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మహిపాల్ రెడ్డి, జడ్పీటీసీ రాఘవ రెడ్డి, సర్పంచ్ వీజీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. జగ్జీవన్ రామ్ ఓ మహనీయుడు, స్వతంత్ర సమరయోధుడు, గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి భారత పార్లమెంటులో 40 ఏండ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడాపనిచేశారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. బీఆంఎస్ మండలాధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ సంజీవరావు పటేల్, ఎంపీటీసీ రాములు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బాబు, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు రమేష్, గ్రామ యూత్ అధ్యక్షుడు నర్సాగౌడ్, మండల యూత్ అధ్యక్షుడు రాజగౌడ్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది సాయిరాం, రాజు, శివరాజ్, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





సునీతారెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ మాజీ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను బుదవారం మనోహరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. నర్సాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రజల ఆశాజ్యోతి వాకిటి సునితలక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను నియోజక వర్గంలో ఘనంగా నిర్వహించగా మండలంలోని గౌతోజిగూడ, పోతారం, పర్కిబండా గ్రామాలకు చెందిన నాయకులు అధిక సంఖ్యలో తరలివెల్లారు. ఈ సందర్భంగా ఎంపీటీసి చింతల శ్రీలత ఆనంద్, గౌతోజిగూడ గ్రామ సర్పంచ్ బొడ్డు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్‌ల ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో హజరయ్యారు. ఈ సందర్భంగా సునితా లక్ష్మారెడ్డికి శాలువాలతో సత్కరించి సునితా లక్ష్మారెడ్డి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేసి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసి నర్సయ్య, వార్డు సభ్యులు శ్రీనివాస్, ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ నర్సింలు, నాయకులు ఆనంద్, రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లీకేజ్ ప్యాకేజీల ప్రభుత్వాన్ని వెంటనే గద్దెదించాలి

ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు
బీజేపీ మండల అధ్యక్షుడు కోణం విఠల్



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, పరీక్ష పత్రాల లీకేజీలపై ప్రజల తరపున ప్రశ్నిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అక్రమ అరెస్టు చేయడం దారుణమని మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు రాస్తారోకో చేసేందుకు బయలుదేరితే కనీసం నిరసన వ్యక్తం చేయకుండా పోలీసులు అక్రమంగా ఎక్కడికక్కడ బీజేపీ శ్రేణులను అరెస్టు చేయడం కేసీఆర్‌లోని భయాన్ని తెలుపుతుందన్నారు. న్యాయ వ్యవస్థపై ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకం లేని బీఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు బండల శ్రావణ్, మండల ప్రధాన కార్యదర్శి మంగళి కృష్ణ, రాజ్ కుమార్, అనిల్, సాయిలు , విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎల్ఆర్ బేకరీ ప్రారంభించిన ఎంపీపీ



నవతెలంగాణ-మెదక్ డెస్క్

చేగుంట పట్టణ కేంద్రం మక్క రాజ్ పేట రోడ్డులో ఎస్ఎల్ఆర్ టి అండ్ స్నాక్స్ బేకరిని బుధవారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్ లు, బేకరీ ఓనర్ సిరిగోజి రమేష్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ నిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, జీవనోపాధి కోసం సిరికోజి రమేష్ బేకరిని పెట్టుకోవడం చాలా సంతోషకరమన్నారు. నిరుద్యోగులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్సీ కార్పొరేషన్ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, దుర్గయ్య, డైరెక్టర్ రఘురాములు, స్టాలిన్ నర్సింలు, సోమ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు

- ఇదే ఐకమత్యంతో పార్టీ అభివృద్ధికి పాటుపడాలి
- తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి అభినందనలు తెలిపారు. బుధవారం తూప్రాన్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తూప్రాన్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి 14 గ్రామ పంచాయితీల నుంచి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు వందల సంఖ్యలో హజరై విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమానికి నియోజక వర్గ ఇంచార్జ్ బోడకంటి వెంకటేశ్వర్లు, జడ్‌పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ రాష్ట్ర ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డిలు హజరై పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించినట్టు తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త నుంచి నాయకుని వరకు ఐక్యమత్యంతో ఉండి పార్టీ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన మాదిరిగానే ఇదే ఐకమత్యాన్ని పార్టీ అభివృద్ధిపై చూపి పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లి రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నియోజక వర్గంలో లక్ష ఓట్ల మెజారిటీతో గెలుపించుకోవాల్సి బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త, నాయకునిపై ఉందని తెలిపారు.

ప్రభుత్వం ఐకేపీ సెంటర్లను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం అధికంగా పండడం వలన వడ్ల కొనుగోలు సొసైటీల ద్వారానే కాకుండా ఐకేపీ సెంటర్ ద్వారా కూడా కొనే విధంగా ఏర్పాటు చేయాలని మండలంలోని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాసంగి పంట అనుకున్న దానికంటే అధికంగా దిగుబడి వస్తుందని సొసైటీల ద్వారా వడ్లు కొనుగోలు చేసినట్లయితే రోజుకు ఒక లారీ కూడా తూకం చేయడం కష్టమవుతుందని, ఐకేపీ సెంటర్లను ప్రారంభించినట్లయితే మహిళలకు ఉపాధి దొరికినట్లు అవుతుంది. ఎలాంటి అవకతవకలకు జరగవని రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. సొసైటీల ద్వారా వడ్లను కొనుగోలు చేయడంతో తాళి (పొల్లు) పేరుతో అధికంగా వడ్లు తూకం చేస్తున్నారని, ఒక క్వింటాలుకు ఐదు కిలోల చొప్పున రైతుల వద్ద నుంచి అధికంగా తూకం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిక్కు తోచని స్థితిలో రైతులు వడ్లను సొసైటీలకు అమ్మవలసిన పరిస్థితి ఏర్పడిందని ఐకేపీ సెంటర్ల ద్వారా అయితే మహిళలు మోసాలకు పాల్పడకుండా ఉంటారని తెలిపారు. ఏప్రిల్, మే నెలలో అకాల వర్షాలు వచ్చే ప్రమాదం ఉన్నందున, వడ్ల తూకం తొందరగా జరుగుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఐకేపీ సెంట్రల్ లను ఎత్తివేయడం వలన రైతులు ఎంతో నష్టపోయారని, కావున ప్రభుత్వం ఐకేపీ సెంటర్లను పున: ప్రారంభించాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఐకేపీ సెంటర్లను ఏర్పాటు చేయకుంటే అకాల వర్షాలతో వడ్లు ధాన్యం నానిపోయి రైతులు పూర్తిగా నష్టపోతారని దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు

రైతులను ఆదుకోవాలి



రైతు కన్నాపురం బాగా గౌడ్

ప్రభుత్వం నిజాంపేట మండలంలో ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి. గతంలో ఇందిరా క్రాంతి పథకం ద్వారా వడ్లు కొనుగోలు చేయడం జరిగింది. ఎలాంటి అవకతవకలు జరగకుండా తూకం చేసేవారు. ఐకెపి సెంటర్లను ఎత్తివేయడంతో రైతులు అనేక నష్టాలకు గురవుతున్నాము. ప్రభుత్వము వెంటనే ఐకెపి సెంట్రల్‌లను ప్రారంభించేలా తగు చర్యలు తీసుకోవాలి.

ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి

నవతెలంగాణ-మెదక్ డెస్క్

చేగుంట మండల కేంద్రంలోని బుధవారం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఉపాధ్యాయ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తపస్సు జిల్లా ప్రధాన కార్యదర్శి చల లక్ష్మణ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా పని చేశారని, 1974లో వ్యవసాయ శాఖ మంత్రిగా ఉండి కరువు నివారించడంలో ప్రముఖ పాత్ర వహించారన్నారు. ఈ కార్యక్రమంలో తపస్సు జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, టీపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు విఠల్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, బాల పోచయ్య, రామకృష్ణ, ఉపాధ్యాయులు ఆంజనేయులు, రమేష్, వెంకటేష్, యాదగిరి, మధు రెడ్డి, సిద్దార్థ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ అరెస్టు అప్రజాస్వామికం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

వికారాబాద్‌లో జరిగిన పదవ తరగతి పరీక్షల ఘటనలో నిర్లక్ష్య వైఖరిని ప్రశ్నించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బలమూరు వెంకట్‌లను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బుధవారం కాంగ్రెస్ నాయకులు హుస్నాబాద్ పట్టణంలో ధర్నా చేసి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయకపోతే ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామన్నారు. విద్యార్థి నాయకుల అరెస్టుల పైన చూపిన శ్రద్ధ లీకేజీ దొంగలపై ఈ ప్రతాపం చూపిస్తే బాగుంటుందని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నేవేని విద్యాసాగర్ . హుస్నాబాద్ మండల అధ్యక్షుడు శ్రీశైలం, కొహెడ మండల అధ్యక్షుడు దూలం శ్రీనివాస్, జిల్లా సెక్రటరీ బండెల హరీష్, అసెంబ్లీ సెక్రటరీ పోగుల కుమార్, నగేష్, బాషావెని రాజు కుమార్, కమలసన్ కూన విశ్వతేజ, గొర్ల తిర్మలేష్, అనిల్, దొంతరవేణి రాజు తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-మద్దూరు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బీజేవైఎం జిల్లా కార్యదర్శి సోగాల మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రశ్నిస్తుండడంతో ఓర్వలేని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అక్రమంగా అరెస్టు చేయించడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆగవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి ఉదయ్ కుమార్, బీజేవైఎం మండల కార్యదర్శి యామా శ్రీకాంత్, ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి , రామకృష్ణారెడ్డి, సందీప్, రాజు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు



ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

నవతెలంగాణ-గజ్వేల్



బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల గొంతుకగా నిలిచారని 116 వ జయంతి సందర్భంగా బుధవారం గజ్వేల్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి అయన సేవలను ఎమ్ఎస్‌పి నాయకులు మైస రాములు, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బ్యాగరి వేణులు గుర్తు చేశారు. అనంతరం జగ్జీవన్ రావ్ చరిత్రను వారు గుర్తు చేసుకున్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.

బాబూ జగ్జీవన్ రామ్‌కు పీఆర్‌టీయూ ఘన నివాళి

నవతెలంగాణ -గజ్వేల్

మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో గజ్వేల్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ, గజ్వేల్ మండల శాఖ అధ్యక్షుడు ఊడెం వేమారెడ్డి, రాష్ట్ర సీనియర్ అసోసియేట్ అధ్యక్షులు , పి. రామకృష్ణారెడ్డి కె.హన్మంతరెడ్డి , శివశంకర్, గజ్వేల్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఊడెం వేమారెడ్డి, తీగుళ్ల లింగం, జగదేవపూర్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి వెంకట్రాంరెడ్డి కుకునూరు శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. కనక రాములు, బాలు చరణ్, ఎండి షాబుద్దీన్, రాష్ట్ర కార్యదర్శులు కే ప్రభాకర్, ఆర్ శ్రీనివాసరావు, వి సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్ చారి, నోరి భాస్కర్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సిహెచ్ నాగరాజు జిల్లా కార్యదర్శులు యు గణేష్ పి వెంకటేష్ గౌడ్ సీనియర్ నాయకులు ఎండి బషీరుద్దీన్, జ్యోతి రెడ్డి, భూపతి రెడ్డి, వేణు, ఉపాధ్యాయులు బిల్ల శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, నర్సింహారెడ్డి, పాపారావు, , వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పోటా పోటీగా టీఆర్ఎస్, బీజేపీ నాయకుల దిష్టిబొమ్మల దహనం



నవతెలంగాణ - సిద్దిపేట

పదో తరగతి పేపర్ లీకేజ్ సూత్రదారి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అంటూ బీఆర్ఎస్‌బీ నాయకులు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను బిజెపి నాయకులు దగ్ధం చేశారు. పేపర్ లీ కేజీకి కారకులు బిజెపి నాయకులనీ.... కాదు టిఆర్ఎస్ ప్రభుత్వం మేనని ఒకరికొకరు ఆరోపణలు చేసుకుంటూ, పట్టణంలో ర్యాలీ నిర్వహించి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఒక్కసారిగా పట్టణంలో కొంత ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒకరికొకరు ఆరోపణలు చేసుకుంటూ విమర్శించుకున్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మల్లుపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా బచ్చలి లింగం



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

మిరుదొడ్డి మండల పరిధిలోని మల్లుపల్లి ముదిరాజ్ సంఘ కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా బచ్చలి లింగం. ఉపాధ్యక్షులుగా మంతూరి దర్మయ్య.ప్రధాన కార్యదర్శిగా పోగాకు ఎల్లం.కోశాధికారిగా మంతూరి రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షులు మ్యాకల నాగరాజు తెలిపారు. అనంతరం అధ్యక్షుడులుగా ఎన్నికయిన బచ్చలి లింగం మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి నన్ను ఎన్నుకున్న ముదిరాజ్ సంఘానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ముదిరాజ్ సంఘానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ముదిరాజ్ సంఘంలో చైతన్యం పెంచి ముదిరాజ్ కులస్తులను ఏక తాటికి తెవడమే తమ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. గ్రామంలో ముదిరాజ్ సంఘం అభివృద్ధికి ఎల్లప్పుడూ కమిటీ సభ్యులు కృషి చేయడం జరుగుతుందని సూచించారు.మాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేకంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం గ్రామ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు తిప్పరబోయిన శివయ్యను మరియు తేగ పెద్ద మనిషి ఇరమైన నర్సయ్యను ముదిరాజ్ సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ శివ పెళ్లికి పుస్తె మట్టెలు అందజేసిన ఎంపీపీ




నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన శివకుమార్ పెళ్ళి సందర్భంగా బుధవారం మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ పుస్తె మట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి, అమృత్ రెడ్డి, చెక్కలి రాములు, వార్డు సభ్యులు గణేష్, చాకలి నర్సింలు, ఎల్లం, రమేష్ తదితరులున్నారు.

గొప్ప నేత జగ్జీవన్‌రామ్

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తెలిపారు. బుధవారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామం గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత సమాజాభివృద్ధికోసం వారు చేసిన సేవలు గొప్పవని అణగారిన వర్గాల అభ్యున్నతికి కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమల్లో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యాదగిరి, మతిన్, రూబెన్, ఎల్లయ్య, అహ్మదీపూర్ సర్పంచ్ చాడ నవీన శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ఆనందం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్,బీఆర్ఎస్ నాయకులు అహ్మద్, నిజామోద్దీన్, బుచ్చిరెడ్డి, నరేందర్, ఎల్లయ్య, నాంపల్లి, శ్రీనివాస్, సంతోష్ , మరియు మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

నవతెలంగాణ - సిద్దిపేట



బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని బీ . జె . ఆ ర్ . చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లింగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ముక్క రమేష్, ఉపాధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్, వి.శ్రీనివాస్, ఐత శివకుమార్, లింగారెడ్డి పాల్గొన్నారు.

ఉన్నవారికే దక్కిన డబుల్ బెడ్ రూమ్

- తిరిగిసర్వే చేయాలని ప్రతిపక్షాల డిమాండ్

నవతెలంగాణ -గజ్వేల్



డబుల్ బెడ్ రూమ్ డ్రా పద్ధతిలో 1100 మందికి లబ్దిదారులకు ఇండ్లు దక్కగా ఇందులో 500 మందికి పైగా పక్క ఆస్తులు, అంతస్తులు ఉన్నవారికి వచ్చాయని సీ పీ ఐ. (ఎం) నాయకులకు సమాచారం వస్తుంది. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మొత్తం 20 వార్డులు ఉండగా అన్ని వార్డుల్లో పార్టీ నేతలకు పరిచయం ఉన్న వ్యక్తుల ద్వారా సమాచారం సేకరించడమే కాకుండా క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించగా వారి ఇంటి పేరుతో సహా సమాచారం అందించారు. ఈ సమాచారాన్ని సిద్దిపేట జిల్లా ఉన్నంత అధికారులకు వినతిపత్రం అందించారు. గజ్వేల్ ఆర్డిఓ కార్యాలయం వద్ద రాస్తారోకో నిర్వహించారు. స్థానిక ఆర్డీఓ కు వినతిపత్రం అందించారు. గజ్వేల్ లో జరిపిన ఇంటింటి సర్వే సరిగా జరగలేదని అందుకే ఉన్నవారికి డబుల్ బెడ్ రూమ్ దక్కాయని అధికారులు దృష్టికి తీసుకుపోయారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం మున్సిపల్, ఆర్డీవో కార్యాలయం, మున్సిపల్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు చుట్టూ వందలాది మంది రోజు ఇంటి ముందు వెళ్లి డబుల్ బెడ్ రూమ్ కావాలని వినతి పత్రాలు అందిస్తున్నారు.

మూడు దశాబ్దాలుగా ఇండ్ల కోసం పోరాటం

తాము మూడు నాలుగు దశాబ్దాల క్రితం గజ్వేల్‌కి బతుకుతెరువు వచ్చామని అయినా తమకు ఇల్లు రాలేదని చాలామంది ఆవేదన చెందుతున్నారు. మరోసారి విచారణ చేపట్టి న్యాయం చేయాలని క్షేత్రస్థాయిలో రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంటు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు ప్రకారం ఇంటింటి సర్వే చేస్తే ప్రస్తుతం 500 మందికి పైగానే ఇల్లు ఉన్నవారికి దక్కినట్లు బయటపడుతుందని స్థానిక పాలకవర్గం దృష్టికి మహిళలు తీసుకొస్తున్నారు. నిత్యం ప్రజా సంఘాలకు నిరుపేదల ఫోన్ల ద్వారా సమాచారం అందుతుంది.

పేదలుపెట్టుకున్న దరఖాస్తులు 3150

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో సుమారు ఇల్లులేని నిరుపేదలు 3150 మంది డబుల్ బెడ్రూం ఇళ్ళ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అధికారుల కాలయాపన వల్ల రెండున్నర సంవత్సరాల నుండి మరికొంత పేదలు వివిధ ప్రాంతాల నుండి బ్రతుకు రావడం వల్ల దరఖాస్తుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. గత నెల రోజుల క్రితం మున్సిపల్ కార్యాలయంలో 1350 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు జాబితాను విడుదల చేశారు. దాంతో అర్హులకు డబుల్ బెడ్రూం ఇళ్ళు మంజూరు చేయలేదని లబ్ధిదారులకు మద్దతుగా రోడ్డెక్కి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి , సీ పీఐ(ఎం), బిజెపి, బీఎస్పీ పార్టీలు

రాస్తారోకో, నిరసనలు

మున్సిపల్ కార్యాలయంలో 1350 మంది లబ్దిదారుల పేర్లతో తుది. జాబితాను విడుదల చేశారు. ఎంపికలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికే అధికంగా డబుల్ బెడ్రూం ఇళ్ళు మంజూరు కావడంతో రెండు మూడు దశాబ్దాలుగా నుండి ఇల్లు లేక కిరాయి ఇళ్ళలో. ఉంటూ దరఖాస్తు చేసుకొని ఇల్లు వస్తాయని, ఆశలో కాలం వెళ్ళదీస్తున్న అన్ని అర్హతలు ఉన్న నిరుపేదలకే లక్కీ డ్రాలో ఇల్లు రాకపోవడంతో చాలా మంది మనస్థాపానికి గురయ్యారు. ముమ్మాటికి అధికారుల నిర్లక్ష్యం వల్లే పేదలకు దక్కలేకపోయాయి., అనర్హులు అర్హులుగా మారారని వాపోతున్నారు.

3150 దరఖాస్తుల వడపోత



డబుల్ బెడ్ రూమ్ కోసం 3150 దరఖాస్తు చేసుకోగా వడపోత తర్వాత 1350 మందిని గుర్తించారు. ఇందులో 1100 మందిలో లాటరీ పద్ధతిలో కేటాయించారు. డబుల్ బెడ్ రూమ్ దక్కని వారు పలు నిరసనలు వెల్లువెత్తాయి.

125 గజాల స్థలం ఇవ్వండి

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మరో 2500 మంది నిరుపేదలు ఉన్నారు. వీరికి 125 గజాల స్థలం ఇవ్వండి. కేటాయించిన 1100 మందిలో ఇంటింటి సర్వే రేషన్ కార్డు, బ్యాంకు అకౌంట్ పరిశీలన చేయాలి. ఇల్లు ఉన్న వారిని గుర్తించి తొలగించాలి. నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలి.

- సందపోయిన ఎల్లయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ర్గ సభ్యులు

ప్రశ్నాపత్రాల లీకేజీలో బీజేపీ కుట్ర

- బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

తెలంగాణ రాష్ట్రంలో ప్రశ్నాపత్రాల లీకేజీలో బీజేపీ కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని, పేపర్ లీకేజీకి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం హుస్నాబాద్ పట్టణంలో బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బండి సంజయ్ రాజీనామా చేయాలని, ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. బండిసంజయ్‌కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తదనంతరం బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్ మాట్లాడుతూ పదో తరగతి పేపర్ లీకేజీలో బీజేపీ హస్తం ఉందని బట్టబయలైందన్నారు. బీజేపీ నీతిమాలిన రాజకీయాలు చేస్తోందన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు. పదో తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారాన్ని పోలీసులు బట్టబయలు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని, ప్రభుత్వంపై బురద చల్లాలనే ఉద్దేశంతోనే బీజేపీ నేతలు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలోనియోజకవర్గ అధ్యక్షులు గందే చిరంజీవి, నియోజకవర్గ యూత్ అద్యక్షుడు కామిరెడ్డి క్రాంతి, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్,అరుణ్ కుమార్, విజయభాస్కర్, కౌన్సిలర్ బోజ్జ హరీష్, మేకల వికాస్,



కాయుత నవీన్ రెడ్డి, కాయిత రాజేందర్ రెడ్డి బస్వరాజు నాగరాజు, కొలిపాక తిరుపతి, అభిషేక్ రెడ్డి, కంప అశోక్, నరేందర్ రెడ్డి,కనగండ్ల అజయ్,సురేష్,బత్తుల జగ్జీవన్ రామ్ ,దూల సురేష్, పల్లె నవీన్, మొగిలి పక రాజేష్, ఎర్రవెల్లి నవీన్,మహేష్, రాకేష్, సాగర్, ప్రభాకర్, కిట్టు, చంటి, అష్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

- ఎఫ్ డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి

నవతెలంగాణ జగదేవపూర్

విద్యార్థుల భవిష్యత్‌కు పునాది పాఠశాలలేనని, ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం వేడుకలను మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. పేద పిల్లల కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఎఫ్‌డీసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి పాఠశాల అభివృద్ధి కోసం లక్ష రూపాయలు అందిస్తామని, టీవీ అందిస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల పారిశుధ్య పనుల కోసం తక్షణమే రూ.పది వేలు అందించారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు బాల్ రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఏసిపి రమేష్ మాట్లాడారు. పాఠశాల వార్షికోత్సవ వేడుకలలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, ఏఎంసీ చైర్మన్ మదాసు శ్రీనివాస్, సర్పంచ్ భానుప్రకాష్ రావు, ఎంఈఓ ఉదయ్ భాస్కర్ రెడ్డి, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీటీసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ భూమయ్య, ఎంపిటిసి మంజుల మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఐలయ్య, ఎస్ఎంసీ చైర్మన్ ఐలయ్య, బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకుడు, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు రంగా వెంకట్ గౌడ్, సీనియర్ నాయకులు దయానంద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లయ్య, రామకృష్ణ రెడ్డి, శ్రీ రాంరెడ్డి, నవీన్, ఈశ్వర్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శశిధర్ శర్మ టిపిటిఎఫ్ జిల్లా





అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిఖార్జున్, యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, మండల అధ్యక్షుడు శంకర్ పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ- గజ్వేల్

దళితులు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, కుల వివక్షను రూపుమాపిన సమతా వాది డా బాబు జగ్జీవన్ రామ్ అని, అతని ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని యువజన సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు సూచించారు. బుధవారం గజ్వేల్ లో యువజన ప్రతినిధులు దళిత సంఘాలు ప్రజాసంఘాల ప్రతినిధులతో కలిసి వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించి మాట్లాడుతూ దళిత వర్గాల ఆశాజ్యోతి కుల వివక్ష నిర్మూలనకు కృషిచేసిన సమతా వాది డా బాబు జగ్జీవన్ రామ్ అని గొప్ప దార్శనికుడని ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఉన్నతంగా ఎదగాలని వివరించారు. అంటరాని తనంపై పోరాటం చేశారని భారత దేశ ఉప ప్రధానిగా దేశప్రజలకు సమర్థవంతమైన సుపరిపాలనను అందించినట్లు ఆయన చెప్పారు. గత 50 సంవత్సరాల క్రితం వ్యవసాయ శాఖలో రక్షణ శాఖలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపించారని ప్రతి



సమస్యలను ఎదుర్కొంటూ ముందుకు వెళ్లి అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారని ప్రతి ఒక్కరూ ఆయన్ని ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు.

నిరుపేదల కన్నీరు తుడవడమే కర్తవ్యం



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

నిరుపేదలకు ఆపద వస్తే నేనున్నానంటూ వారి కళ్ళలో వచ్చే కన్నీటిని తుడవడమే ప్రథమ కర్తవ్యమని, పేద ప్రజలకు సేవ చేయడంలో వెనుకాడమని సామాజిక ప్రజాసేవకురాలు ఇందుప్రియాల్ అంగన్వాడి టీచర్ మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. బుధవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొండ వెంకటేశం కుటుంబాన్ని పరామర్శించి నిత్యవసర సరుకులు, బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం అదే గ్రామానికి చెందిన తెలంగాణ మాల మహానాడు జిల్లా గౌరవ అధ్యక్షులు దార మల్లయ్య భార్య దుర్గమ్మ మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కో ఆర్డినేటర్ ర్యాకం శ్రీరాములు, తెలంగాణ మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి, జిల్లా కార్యలయ కార్యదర్శి చంద్రం, మండల అధ్యక్షులు దార స్వామి,మాజీ సర్పంచ్ రోశయ్య, సామాజిక సేవకులు మహమ్మద్ ఉమర్,రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, స్థానికులు స్వామి, కిరణ్, కుమార్, చంద్రం, మహేష్, యాదగిరి, చంద్రం, రాయపోలు రాజు, అస్కస్వామి, అలిబిల్లి కుమార్, నవీన్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ఆశిష్ బకెట్ బిర్యానీ పాయింట్ ప్రారంభం



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వెల్ ప్రేజ్ఞపూర్ మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆశిష్ బకెట్ బిర్యానీ షాప్ యాజమాన్యం స్వామితో కలిసి జిల్లా ఐవీఎఫ్ యువజన అధ్యక్షులు నేతి చిన్న సంతోష్ గుప్తా ప్రారంభించారు. శ్రీ ఆశిష్ బకెట్ బిర్యానీ ఏర్పాటు చేసిన స్వామి నీ అభినందిస్తూ నాణ్యమైన రుచికరమైన ఆహార పదార్థాలు వినియోగదారులకు అందించాలని సూచించారు. వినియోగదారుల మనలను పొందాలని తద్వారా వ్యాపార అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మిత్ర బృందం గాడిపల్లి బలరాం, విష్ణు, కొమురవెల్లి ప్రవీణ్, దయానంద్ రెడ్డి, హరి, నరేందర్,తదితరులు ఉన్నారు.

కేసీఆర్ ఫ్లెక్సీలను దహనం చేసిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ ములుగు

బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ ములుగు మండంలోని వంటిమమిడి చౌరస్తాలో ములుగు మండల అధ్యక్షుడు పల్లె రమేష్ ఆధ్వర్యంలో కేసీఆర్ ప్లెక్సీలను దహనం చేశారు. బండి సంజయ్‌ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకు అక్రమంగా అరెస్టు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి అరెస్టులకు భారతీయ జనతా పార్టీ భయపడదని ములుగు మండల్ అధ్యక్షుడు పల్లె రమేష్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఓబీసీ కార్యదర్శి తలారి లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి అన్నెబోయిన యాదగిరి, సింగన్న గూడ భుత్ అధ్యక్షులు బయ్యారం రాజు గౌడ, వైట్ల కమ్మరి చారి ఎలిగేటి అనిల్, మన్నె నవీన్, సురేష్ పాల్గొన్నారు.


ఆగకుండా వెళ్లిన బండి సంజయ్



నవతెలంగాణ - సిద్దిపేట

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మంగళవారం రాత్రి 10 గంటలకు హైదరాబాదు నుండి కరీంనగర్ వెళ్తున్న సమయంలో సిద్దిపేట పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ప్రెస్‌మీట్ ఉంటుందని తెలుసుకున్న టీఆర్ఎస్ నాయకులు, పేపర్ లీకేజీకి కారకుడు బండి సంజయ్ అని అక్కడికి వచ్చి నిరసన తెలియజేస్తూ నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు బండి సంజయ్‌ని కలవగానే వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఒక్కసారిగా అమరవీల స్తూపం వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.


బీజేపీ నాయకుల అరెస్టు అక్రమం



నవతెలంగాణ-తొగుట

బీజేపీ నాయకుల అక్రమ అరెస్టులు సరి కాదని బీజేపీ మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం అన్నారు. బుధవారం బండి సంజయ్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావుల అరెస్టుకు నిరసనగా బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. పోలీసులు వారిని అరెస్టు చేశారు. మంగళవారం అర్ధరాత్రి కరీంనగర్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్, బుధవారం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావులను అక్రమంగా అరెస్టు చేయడం సరి కాదన్నారు. మండల ఉపాధ్య క్షులు ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి వరదపల్లి నర్సింహారెడ్డి,నాయకులు బెజుగామ రమేష్,పొతరాజు శంకర్,పిట్ల దాసు తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో బీజేపీ నాయకులను పోలీసులు బుధవారం ముందస్తు అరెస్టు చేశారు. బీజేపీ హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, కోమటి స్వర్ణలత-సత్యనారాయణ, అక్కు శ్రీనివాస్ లతో పాటు నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

13న మైనారిటీ యువతకు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-నంగునూరు

మైనార్టీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకం కింద 2022 -23 సంవత్సరానికి గాను ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ మైనారిటీ యువతీ, యువకులకు ఈనెల 13న గురువారం నంగునూరు ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 11-00 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్ తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు తమ నిజ ధ్రువీకరణ పత్రాలతో రావాలని కోరారు. ఎస్బీఐ (ఏడిబి), యూనియన్ బ్యాంక్ , కెనరా బ్యాంక్, ఐసీఐసీఐ, ఏపీజీవీబీ బ్యాంకుల మేనేజర్లు కూడా వివరములతో తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు.

ఘనంగా జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు

నవతెలంగాణ - చిన్నకోడూరు



స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త, పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించిన దివంగత బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి ఐఎన్ టియుసి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సుంచు రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు.

జాతరకు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-బెజ్జంకి

శ్రీ లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే జాతరలో ఎవరైనా అవాంతరాలు సృష్టిస్తే చట్టపరమైన కఠిన చర్యలు చేపడుతామని ఎస్ఐ ప్రవీణ్ రాజ్ బుధవారం హెచ్చరించారు.జాతరలో యువత అసభ్యంగా ప్రవర్తిస్తూ విద్వేషాలు సృష్టించే విధంగా వ్యవహరిస్తే సహించేదిలేదని..బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాంతియుత వాతవరణంలో విజయంతమయ్యేల ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ సూచించారు.

ఆరోగ్య సంరక్షణకు ఓపెన్‌జిమ్ దోహదం



నవతెలంగాణ-కోహెడ

ఆరోగ్య సంరక్షణకు గ్రామస్థులకు ఓపెన్‌జిమ్ ఎంతో దోహదపడుతుందని ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ అన్నారు. బుధవారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఓపెన్‌జిమ్ ఏర్పాటుకు ఎంపీపీ, సర్పంచ్ ఎడబోయిన సత్తయ్య భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మంత్రి తన్నీరు హరీశ్‌రావు బస్వాపూర్‌లోని అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణకు వచ్చినపుడు ఆయన ఇచ్చిన హామి మేరకు రూ.8 లక్షలు మంజూరి చేసినట్లు తెలిపారు. ఓపెన్ జిమ్ ఏర్పాటుకు సహకరించినందుకు యువకులు, గ్రామస్థులు మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. యువకులు, విద్యార్థులు, గ్రామస్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొక్కుల రమేష్, మాజీ సర్పంచ్ తాటిపాముల శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎండీ ఇక్బాల్, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు ద్యావర శ్రీనివాస్, వార్డు సభ్యులు బండి సంపత్, సామాల గిరిధర్, గ్రామస్థులు ఎండీ ముజ్జు, తాటిపాముల సుధీర్, తాటిపాముల వికాస్, తాటిపాముల శ్రీనివాస్, నందిని, తాటిపాముల లింగంగౌడ్, ఎండీ నసీర్, సాయిబాబ, గణేష్, నవీన్, కిషన్, రాజేష్, నరేష్, ఆంజనేయులు, శ్రీకాంత్, రాజశేఖర్, లింగం, ఐలయ్య, మహేందర్, ప్రవీణ్, రాజు, మాంకాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు ఇతర రంగాలలో రాణించాలి

ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, అడిషనల్ డీసీపీ మహేందర్



నవ తెలంగాణ - సిద్దిపేట

విద్యార్థులు చిన్నవాటి నుండి చదువుతో పాటుగా ఇతర రంగాల్లో రాణించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, అడిషనల్ డీసీపీ మహేందర్ అన్నారు. మంగళవారం రాత్రి జిల్లా కేంద్రంలో నిర్వహించిన రావుస్ మై టెక్నో సూల్ వార్షికోత్సవ కార్యక్రమంలో సిద్దిపేట అడిషనల్ డీసీపీ మహేందర్ తో కలిసి రఘోత్తంరెడ్డి మాట్లాడారు. అంతకు ముందు పాఠశాల విద్యార్థులు ముఖ్య అతిధులను ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి జీవితం ఎంతో విలువైందని, దేశ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమన్నారు. దేశ అభివృద్ధి అనేది యువకులపైనే ఆధారపడి ఉంటుందన్నారు. క్రమ శిక్షణతో చదువుకోని, ఉన్నత స్థాయితో స్థిరపడాలని అన్నారు. కేవలం చదువు మాత్రమే కాకుండా సాంస్కృతిక, క్రీడా రంగాల్లోగా రాటించాలన్నారు. పాఠశాలల్లో నేడు విద్యా వ్యాపారంగా మారిందని, కానీ ఈ విధంగా విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రవీణ్యం కల్గించే విధంగా యాజమాన్యం కృషి చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ప్రభాకర్ రావు, ప్రిన్సిపల్ తిరుపతి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ములుగులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ ములుగు

ములుగు మండలంలోని వంటి మామిడి విపిజే ఫంక్షన్ హాల్లో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిద్దిపేట జిల్లా టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బోడకంటి వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మహమ్మద్ జాంగిర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్ పాషా మాట్లాడారు. ఆకలికేకల నుండి అన్నపూర్ణగా తెలంగాణ అవతరించిందన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ప్రజలలో ఆత్మవిశ్వాసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ పై పెరిగిందన్నారు. ఆసరాతో అవ్వ, తాతలకు, రైతుబంధు, రైతుభీమాతో రైతాంగానికి, కళ్యాణలక్ష్మితో ఆడబిడ్డలకు, కేసీఆర్ కిట్, అమ్మవడితో గర్భవతులకు, సన్నబియ్యం అన్నం, గురుకుల పాఠశాలలతో విద్యార్థులలో ముఖ్య మంత్రి కేసీఆర్ ఆత్మవిశ్వాసం నింపారు అన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్న తెలంగాణలో ఏ పథకం అమలుచేసినా అది ఒక చరిత్ర అన్నారు. తెలంగాణ వస్తే ఏమొచ్చిందో గుర్తుచేసేందుకే ఆత్మీయ సమ్మేళనాలు అన్నారు. ప్రజలు ఆశించిన దానికన్న, ఊహించని దానికన్నా ఎక్కువ అభివృద్ధి చేసి చూయించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది అన్నారు. కాళేశ్వరం నిర్మాణం, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తితో దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం అవతరించిందన్నారు. తెలంగాణలో పండిన వరి ధాన్యం కొనడానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ కొనడానికి చేతగాక చేతులెత్తేసే పరిస్థితి ప్రజలందరికీ తెలుసు అన్నారు. కేసీఆర్ ను ప్రతిరోజూ తిడుతూ విపక్షాలు ఓట్లేయాలని అడుగుతున్నారు .. కానీ ప్రజలకు కేసీఆర్ గారి కన్న ఎక్కువగా ఏం చేస్తారో చెప్పడం లేదు అని ప్రతిపక్ష నాయకులను ప్రశ్నించారు. కేసీఆర్ మాదిరిగా ప్రజల మేలు కోసం పరితపించి పనిచేసే దార్శనికత కలిగిన ప్రజా నాయకుడు నేత సమకాలీన రాజకీయాలలో లేరు అన్నారు. మంచిని మంచిగా, చెడును చెడుగా అంగీకరించే సమాజం తెలంగాణ సమాజం అన్నారు. కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ లబ్ధి పొందాలని బిజెపి నాయకులు చూస్తున్నారని కానీ ప్రజలు తగిన సమయంలో గుణపాఠం చెప్తారని తెలిపారు. కరువుతో తండ్లాడిన తెలంగాణలో నేడు నాట్లేయడానికి కూలీలు దొరకని పరిస్థితి వచ్చింది తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిందన్నారు. ఎటుచూసినా తెలంగాణ రాష్ట్రం పచ్చబడింది అన్నారు, గ్రామాల రూపురేఖలు మారాయి అన్నారు, గ్రామాల యొక్క ఆర్థిక వ్యవస్థ బలపడిందన్నారు. గత ఎనిమిదేళ్లలో జరిగిన అభివృద్ధిని ప్రజలు చూస్తున్నారు .. వారి ఆశీస్సులు బీఆర్ఎస్ పార్టీకే ఉంటాయన్నారు. కేసీఆర్ సేవలు దేశానికి, రాష్ట్రానికి అవసరం అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు దేశంలోని అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలని యావత్ భారత దేశ ప్రజలు కేసీఆర్ వైపు చూస్తున్నారు అన్నారు. తెలంగాణ వ్యవసాయం దేశానికి తలమానికం అయింది అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో కరంటు, సాగు, తాగునీటికి కటకట చాలా ఎక్కువ అన్నారు. దేశంలో 24 గంటల ఉచిత కరంటు వ్యవసాయానికి ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. యూపీలో ఆయిల్ ఇంజన్ల మీద ఆధారపడి రైతులు వ్యవసాయం చేస్తున్నారు. 36 లక్షల ఆయిల్ మోటార్లు రైతులు అక్కడ సొంత డీజిల్ తో నడుపుకుంటున్నారు అన్నారు. దేశంలో తెలంగాణతో ధీటుగా నిలిచే రాష్ట్రం మరేది లేదు అన్నారు. ఈ కార్యక్రమంలోని ఎంపీపీ లావణ్య అంజన్న గౌడ్, జడ్పిటిసి జయమ్మ అర్జున్ గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గణేష్ గుప్తా, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు నరసింహారెడ్డి జిల్లా కో ఆప్షన్స్ సభ్యుడు సయ్యద్ సలీం, ములుగు మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

బండి సంజయ్‌దే లీకేజీల కుట్ర

తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రడ్డి



.నవ తెలంగాణ -గజ్వేల్

రాష్ట్రంలో లీకేజీల కుట్ర బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండ సంజయ్‌దే అన్నారు. గజ్వేల్ మినీ క్యాంప్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. పేపర్ లీకేజీ వ్యవహారంలో ఆధారాలతో బయటపడుతున్నాయని తెలిపారు. సీఎం కేసీఆర్‌ను ఎదుర్కోలేక బీజేపీ నీచానికి దిగజారిందన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కోహెడ: పదోవతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాడంటూ బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బీజెపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పథకం ప్రకారమే బీజెపీ రాజకీయ కుతంత్రం చేసిందని విమర్శించారు. విద్యార్థుల ప్రశ్నపత్రాలను లీకేజిలు చేస్తూ వారి జీవితాలను ఇబ్బందులలోకి నెట్టేస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, మాజీ జెడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, పార్టీ ఉపాధ్యాక్షుడు తిప్పారపు నాగరాజు, యువత అధ్యక్షుడు జాలిగం శంకర్, నాయకులు లింగారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేల్పుల శంకర్, తోట రాజ్‌కుమార్, పిడిశెట్టి రాజు, గుగ్గిళ్ళ కార్తీక్, ముంజ సంపత్, గ్రామశాఖ అధ్యక్షుడు బండ వెంకటస్వామి, కార్యదర్శి బబ్బురు శ్రీనివాస్, బిక్షపతి, వట్టిపల్లి రవీందర్‌రెడ్డి, పెసరు సుధాకర్, తిప్పారపు అనిల్, ఉల్లెంగుల లింగాచారి, అన్నాడి రాజిరెడ్డి, పోలవేని కుమారస్వామి, వేముల వీరేశం, ఆవుల చిన్నమహేందర్, మల్లేశం, వేల్పుల లక్ష్మినారాయణ, జైపాల్‌రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

నవతెలంగాణ-సిద్దిపేట

భారతదేశ మొదటి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని సిద్దిపేట లో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మ అద్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జంగోని శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి సీతా బాలు, నాయకులు జంగేటి బాలరాజ్ పాల్గొన్నారు. అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు బాబు జగ్జీవన్ రాం అని సిద్దిపేట జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు పరమేశ్వర్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జన్మదినం పురస్కరించుకొని బి జె ఆర్ చౌరస్తాలో బాబు జగజీవన్ రాం విగ్రహానికి టీఎన్జీవో ఆధ్వర్యంలో పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి విక్రమ్ రెడ్డి, జిల్లా సహా అధ్యక్షులు సురేందర్ రెడ్డి, నాయకులు సయ్యద్ అశ్ఫాక్ అహ్మద్, శశిధర్, సత్యనారాయన, బాలరాజ్ , రఘురామకృష్ణ, వర్మ, నగేష్ ,ప్రవీణ్ రెడ్డి, కృష్ణమూర్తి, అరుణ, సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకట రమణ రెడ్డి, సుమన్, రాజు, సాయి, ఉపేందర్ సుజాత, తదితరులు పాల్గొన్నారు. బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కేవీపీఎస్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కర్రోల్ల నవీన్ , కేవీపీఎస్ నాయకులు సంజీవ్ కుమార్, శేఖర్, రోహిత్,మధు,శివ తదితరులు పాల్గొన్నారు. భారతమాజీ ఉపప్రధాని, దళిత వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఎస్ఎఫ్ఐ నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సంజీవ్, సహాయ కార్యదర్శులు కరోల నవీన్, నాచారం శేఖర్, నాయకులు రోహిత్, మధు పాల్గొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు అరవపల్లి హరికిరణ్, వాసవి క్లబ్ కార్యదర్శి చకిలం రవి, పిఆర్ఓ అయిత శంకర్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ-గజ్వేల్

: బాబు జగ్జీవన్ రావు జయంతి పురస్కరించుకొని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ తరపున జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి వాయిద్ నక్క రాములు గౌడ్ ఆంజనేయులు, షేక్ జాంగిర్ మహంకాల్ చంద్రయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ అక్కారం యాదగిరి, తాళ్ల సాయి, ఐల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బండి అరెస్ట్‌కు నిరసనగా సీఎం కెసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కోహెడ: బీజెపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్ట్ చేయడం పట్ల నిరసనగా బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజెపీ మండల నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అలాగే ఉదయం బీజెపీ మండల నాయకులను పోలీసులు ఉదయం నుండే ముందస్తు అరెస్టులు చేశారు. అరెస్టయిన వారిలో మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం, తీగలకుంటపల్లి సర్పంచ్ మ్యాకల చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యాక్షుడు బొమ్మగాని శివకుమార్‌గౌడ్, బిజెవైఎం మండల అధ్యక్షుడు కంది సత్యనారాయణరెడ్డిలు ఉన్నారు. పిల్లి నర్సయ్య, మ్యాకల రజినీకాంత్‌రెడ్డి, చేను తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, గాజుల వెంకటేశ్వర్లు, గాజుల రవీందర్, ముంజ శివసాయి, సంపత్, రాజు, సాగర్‌గౌడ్, తిరుపతిరెడ్డి, సురేష్, రమణారెడ్డి, రాకేష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్‌డెస్క్: బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ని తప్పుడు ఆరోపణలు చేసి అక్రమంగా పోలీసులు అరెస్ట్ చేసినందుకు బుధవారం అక్కన్నపేట మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద కేసిఆర్ దిష్టిబొమ్మను బిజెపి మండల నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కొయ్యడ కార్తీక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొన్ని కార్పొరేట్ ప్రైవేట్ యాజమాన్యాలకు కేసీఆర్ ప్రభుత్వం తొత్తుగా మారి ఇలాంటి నీచపు చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. తెలంగాణలో పరీక్షలు వస్తే లీక్ ల జాతర నడుస్తుందని విమర్శించారు. పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించలేని చేతగాని ప్రభుత్వం ఇంకా కొనసాగుతుండటం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చేతగానితనం విద్యార్థుల జీవితాలకు శాపంగా మారిందనీ ఈ పేపర్ లీక్ లతో ప్రభుత్వ,చిన్నచిన్న ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిలో ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి భూక్యా సుధాకర్, మండల కార్యదర్శి చొక్కం గణేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గోపగోని అరవింద్, ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి లావుడ్య రైనా నాయక్, బూత్ అధ్యక్షులు పిట్టల హరీష్, ముడవత్ రమేష్,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ రాయపోల్: అక్రమ అరెస్టులుతో బిజెపి పార్టీ నాయకులను అడ్డుకోలేరని కెసిఆర్ అనంతపాలన అంతమొందించే వరకు పోరాటం చేస్తామని బిజెపి మండల అధ్యక్షులు మాదాసు వెంకట్ గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బిజెపి నాయకులు అరెస్టు చేసి రాయపోల్ పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ఇతర నాయకులు అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఏ కారణం లేకుండా అర్ధరాత్రి అరెస్టు చేయడం అలాగే ఏమైందో తెలుసుకోవడానికి వెళ్లిన నాయకులు దుబ్బాక శాసనసభ్యులు రఘునందన్ రావు అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రాచరిక పాలన కొనసాగుతుందన్నారు. కెసిఆర్ పాలన అంతమొందించే వరకు, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజల పక్షాన బిజెపి పార్టీ పోరాడుతుందన్నారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు రాజా గౌడ్, మండల కోశాధికారి సుఖేందర్ రెడ్డి, బిజెపి నాయకులు నర్సింలు, మహేష్, కరుణాకర్ పాల్గొన్నారు.